18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 10 సెప్టెంబర్ 2024 పేజీలు : 12

## అసెంబ్లీలో కాళోజీకి నివాళులర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్09)ః పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా సోమవారం అసెంబ్లీ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్,టిఎంఆర్ఈఐఎస్ ప్రెసిడెంట్ – వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదితరులలు పాల్గొన్నారు.

### పదేళ్లలో నాలుగు రెట్లు పెరిగినా...

# పాత ధరకే పరిమితం



- అందోళన కల్గిస్తున్న అధికారుల తీరు
- రైతుల నెత్తిన కుచ్చుటోపి పెడుతున్న ప్రైవేటు సంస్థలు
- **2014లో 400 కేవీ లైన్‌కు నిర్ధారించిన నష్టపరిహారమే**
- ఇప్పటి **765** కేవీ లైనుకు వర్తింపజేయడమేంటీ..?
- ఇంత అడ్డగోలు భూసేకరణ అన్యాయం
- బీదర్ టు మహేశ్వరం **765** కేవీ లైన్ ఏర్పాటు
- ఆందోళనలకు సిద్ధమవుతున్న భూ బాధితులు

పదేళ్ల క్రితం అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన శంకర్‌పల్లి మీదుగా మిర్‌ఖాన్‌పేట వరకు 400 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసింది. అప్పట్లో ఒక్కో టవర్‌కు 350 చదరపు అడుగుల భూమి చొప్పున సేకరించింది. రోడ్ ఫేసింగ్ భూమికి రూ. 4.50 లక్షలు, రోడ్డుకు దూరంగా ఉన్న భూమికి ఒక లక్ష తగ్గించి రూ. 3.50 లక్షల చొప్పున భూ యజమానులకు నష్టపరిహారం చెల్లించింది. ప్రస్తుతం బీదర్ నుంచి మహేశ్వరం వరకు నిర్మిస్తున్న 765 కేవీ సామర్థ్యం ఉన్న ఒక్కో టవర్‌కు 970 నుంచి 1210 గజాల స్థలం అవసరం ఉంది. ఈ కారిడార్ నిర్మాణం కూడా 60 మీటర్ల వెడల్పుతో సాగుతోంది. కాగా పదేళ్ల క్రితం 400 కేవీ విద్యుత్ టవర్ కోసం సేకరించిన భూమికి నిర్ణయించిన నష్టపరిహారాన్నే ఇప్పుడు 765 కేవీ టవర్ నిర్మాణానికి సేకరిస్తున్న భూమికి చెల్లిస్తుండటంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటి విషయంలో అధికారుల తీరుకు ఆందోళన చెందుతున్న రైతులు ఇక ప్రత్యక్ష నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నారు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : బీదర్ నుంచి రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం వరకు నిర్మించతలపెట్టిన 765 కేవీ విద్యుత్ లైను ఏర్పాటు ప్రక్రియ అందుకు అవసరమైన భూమిని ఇచ్చే రైతులను తీవ్ర నష్టాల్లోకి నెట్టేస్తుంది. విద్యుత్ టవర్ల నిర్మాణానికి అవసరమైన అల్యూమినియం, స్టీలు, సిమెంట్, కూలీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా నిర్ణయించి, రైతు పంట పండించే భూమికి మాత్రం పదేళ్ల క్రితం ధరలనే ఫిక్స్ చేయడంపై అనే క అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాదు 400 కేవీ లైన్‌కు ఫిక్స్ చేసిన నష్టపరిహారాన్నే 765 కేవీ లైన్‌కు చెల్లిస్తుండటంపై మిగతా 2లో

### చిన్నారి ఉసురు తీసిన

# అక్రమ నీటి సంపు

- ఆడుకుంటూ ఆదృశ్యం.. విగత జీవిగా ఆచూకీ..
- నీటి నిల్వ కోసం తవ్విన గుంటలో పడి బాలుడు మృతి
- అక్రమ నీటి దందా చేసే వారి నిర్వాకమంటూ స్థానికుల మండిపాటు
- హృదయవిదారకంగా తల్లిదండ్రుల రోదనలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నీళ్లు నిల్వ కోసం ఏర్పాటు చేసిన గుంట ఓ చిన్నారి ప్రాణం తీసింది. మూడవ తరగతి చదువుతున్న చిన్నారి ఈత కోసం నీటిలో దిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వెంకటేష్, కవితలు భార్యభర్తలు. వీరి కుమారుడు శ్రీనివాస్(12) బతుకుదెరువు కోసం నగరంలోని వట్టి నాగులపల్లిలో జీవనం సాగిస్తున్నారు. శ్రీనివాస్ స్థానిక పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్నాడు. మిగతా 2లో



నీటి గుంటలో చిన్నారి మృతదేహం

### ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన

# కాళోజీ కృషి మరువలేనిది

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09):ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్రలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మిగతా 3లో

# 'వికారం'బాద్ మున్సిపల్

- అస్థవ్యస్థంగా పారిశుద్ధ్య పనులు
- డ్రైనేజీ వ్యవస్థ మరీ ధారుణం..
- రోడ్లన్ని గుంతల మయం..
- దయనీయ స్థితిలో వికారాబాద్ మున్సిపల్
- ఎక్కడికక్కడ తిష్టవేసిన సమస్యలు
- చైర్‌పర్సన్ మంజుల రమేష్ హాయంలోనూ.. మారని మున్సిపల్ రూపు రేఖలు..!
- ఇంకా **3** నెలల్లో ముగియనున్న చైర్‌పర్సన్ పదవీ కాలం
- పాలకులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు




వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09)ః తెలంగాణ రాష్ట్రంలోనే అంత్యాంత వెనుకబడి ఉన్న వికారాబాద్ మున్సిపాలీటీకి ఇంకా మంచి రోజులు రాలేవనే చెప్పవచ్చు. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా.. వికారాబాద్ రూపురేఖలు మాత్రం మారడం లేదు. వికారాబాద్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం ఇక్కడి పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రధానంగా వికారాబాద్ మున్సిపల్‌కు ఇళ్ల ట్యాక్స్‌లు, లేఔట్, భవన నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్స్, యాడ్స్ అనుమతులు, మున్సిపల్ కాంప్లెక్స్‌ల అద్దె, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్స్ ఇలా మున్సిపల్‌కు కోట్లల్లో ఆదాయం సమకూరుతుంది. ఇంత ఆదాయం వస్తున్నప్పటికి మున్సిపల్‌లో మాత్రం ఎక్కడ కూడా అభివృద్ధి కనిపించకపోవడం ఆశ్చర్యకర విషయం. ఎన్నికల సమయంలో వికారాబాద్ పట్టణ రూపురేఖలు మారుస్తామని హామీలు ఇచ్చే పాలకులు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అవుతున్నారని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. మిగతా 3లో

# గణనాధుడి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య





మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09):ఆధ్యాత్మక చింతనలు, భక్తిభావాలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని మాడ్గుల మండలం ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య అన్నారు. గణనాధుడి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవ మండపంలో సోమవారం శాలివాహన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య,తాజా మాజీ 7వ ఏకగ్రీవ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి,ఆలయకమిటి సభ్యులు దండు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులతో కలిసి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలివాహన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు దండు తిరుపతయ్యగౌడ్, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త,మహ్మద్ ఇబ్రహీం, శాలివాహన యూత్ అసోసియేషన్ సభ్యులు సిరుసవాడ వెంకటేష్‌ప్రజాపతి, పాండుప్రజాపతి, శేఖర్, యాదగిరి, రాజ్‌కుమార్, శరణ్‌తేజ్, శివకుమార్, సాయికుమార్, సంజయ్‌రామస్వామి, సిరుసవాడ చింటుప్రజాపతి, కొందూరు జగదీష్, సిరుసవాడ శేఖర్, ఆదిత్య, రిషి, అవినాష్ భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో నాలుగు రెట్లు పెరిగినా...

# పాత ధరకే పరిమితం

**మొదటిపేజీ తరువాయి...** అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. రైతుల ఆమోదం లేకుండా వారి భూముల్లో టవ ర్లు నిర్మించడంతో పాటు పరిహారం కూడా చాలా తక్కువ చెల్లిస్తుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా నష్టపరిహారాన్ని చెల్లించకపోతే.. లైన్ల ఏర్పాటు ప్రక్రియను అడ్డుకోవడానికి కూడా వెనుకాడబోమని రైతులు, భూ బాధితులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

**భూములిచ్చే రైతుల అభిప్రాయం సేకరించరా..?**

బీదర్‌లో ఏర్పాటు చేసిన భారీ సోలార్ పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం... ఆ మేరకు బీదర్ నుంచి మహేశ్వరం మండలం మీర్‌ఖాన్‌పేటలోని 765 కేవీ పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్ వరకు 190 కిలోమీటర్ల మేర భారీ టవర్లు, లైన్లు వేయాలని నిర్ణయిచింది. సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డిజిల్లాల్లోని 20 మండలాలు, 315 గ్రామాల మీదుగా ఈ లైను ఏర్పాటు చేయాలని భావిం చారు. ఆ మేరకు బీదర్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ బహిరంగ ప్రకటన కూడా జారీ చేసింది. ఈ లైన్ల నిర్మాణ కాంట్రాక్ట్‌ను ఎల్ అండ్ టీ సంస్థ దక్కించుకుంది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టుకు భూమిని సేకరించాలంటే..ముందు రైతుల కు నచ్చజెప్పాలి. ఆమోదయోగ్యమైన నష్టపరిహారం చెల్లించాలి. ఆ తర్వాతే పనులు మొదలు పెట్టాలి. కానీ సదరు సంస్థ ప్రస్తుత భూముల ధరలను, రైతుల అభిష్టాన్ని పరిగణలోకీ తీసుకోకుండా ఏకపక్షంగా నష్టపరిహా రాన్ని నిర్ణ యించడమే కాకుండా టవర్లను కూడా ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమైంది. నష్టపరిహారం చెల్లింపులో రైతులకు తీరని అన్యాయం చేస్తోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే రంగారెడ్డి జిల్లాలో గజం భూమి ధర వేలల్లో పలుకుతోంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఈ భూముల ధరలు ఉన్నాయి. మార్కెట్ వాల్యూను పరిగణలోకి తీసుకోకుండా ఒకే రీతిన చెల్లింపులు జరుపుతుండటంపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకా దు విద్యుత్ టవర్లు, కారిడార్ కింద భవిష్యత్తులో ఎలాంటి వాణిజ్య భవనాలు, గోదాములకు అనుమతి ఇవ్వరు. వరి, పత్తి వంటి సాధారణ పంటలు మినహా ఏ్తన పండ్ల తోటలు, టేకు, ఎర్రచందనం సాగుకు అనుమతి ఇవ్వ రు. ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో నష్ట పరిహారం రాక, భవిష్యత్తులో మార్కెట్ ధరకు అనుగుణంగా ఆయా భూములను అమ్ముకోలేక రైతులు నష్టపోయే పరిస్థితి తలెత్తోంది.

**కలెక్టర్ తీరుతో రైతులకు అన్యాయం : చింపుల సత్యనారాయణరెడ్డి, అధ్యక్షుడు, తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్**

ప్రభుత్వ అధికారులు రైతు సానుభూతి పరుగులగా వ్యవహరించాలి. భూములు కోల్పోతున్న వారికి తగిన న్యాయం చేసే విధంగా చూడాలి. కానీ నాటి రెవెన్యూ అధికారులు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఏకపక్షంగా వ్యవహరించారు. ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారు. రైతులకు తీరని అన్యాయం చేశారు. పదేళ్ల క్రితం నిర్ణయించిన నష్టపరిహారానికి ఐదు నుంచి ఆరు రెట్లు అధనంగా నష్టపరిహారం పెంచా ల్సి ఉంటే... అప్పటి జిల్లా కలెక్టర్ మాత్రం 2023 ఆగస్టు 8న ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేసి, రైతుల నోట్ల మట్టికొట్టారు. నష్టపరిహారం చెల్లింపు విషయంలో ప్రైవేటు సంస్థలతో ఆయన కుమ్మక్కైనట్లు ఆరోపణలూ లేకపోలేవు.

**రైతులను బెదిరిస్తే... ఊరుకునేది లేదు : ఎం.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ పంజాయతీ రాజ్ చాంబర్.**

ప్రజా ప్రయోజనం కోసం ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుకునేటప్పుడు అవి ఎవ్వరి నుంచి అయితే సేకరిస్తున్నామో... సంబంధిత వ్యక్తుల (రైతుల) అంగీకారం లేకుండా వారి భూముల్లో విద్యుత్ టవర్లు ఏర్పాటు చేయడం దారుణం. కర్నూలు నుంచి వచ్చే లైనుకు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా రైతులకు చూపించి, బలవంతపు భూసేకరణకు పాల్పడుతున్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలి. లేదంటే పనులు అడ్డుకోవడానికి కూడా వెనుకాడబోం. జిల్లా రైతులకు నష్టం జరుగుతుంటే... చూస్తూ ఊరుకోబోం. ప్రైవేటు సంస్థతో కుమ్మక్కై... రైతులకు తీరని అన్యాయం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

# వినాయక నిమజ్జన సందర్భంగా పరిసరాలను పరిశీలించిన మేయర్ దుర్గా



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 09): వినాయక నిమజ్జనోత్సహాల దృష్టిలో ఉంచుకొని మీర్పేట్ మేయర్ పరిసరాలను పరిశీలించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక నిమజ్జనోత్సవం దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ సాధారణ నిధులతో ఏర్పాటు చేసిన మంత్రాల చెరువులో క్రేన్ నీ పరిసరాలను పరిశీలిస్తున్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ మీర్పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రజా ప్రతినిధులు తో పాటు పలువురు నేతలు కలిసి సోమవారం పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... వినాయక నిమజ్జనోత్సాహలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా పోలీస్ సిబ్బందికి మున్సిపాలిటీ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ జ్ఞానేశ్వర్, డి ఈ ఈ వెంకన్న, ఏ ఈ ఈ శ్రీనివాసులు, వర్క్ ఇన్స్పెక్టర్లు,కార్పొరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

★కారు బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 08):కారు బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెంది,మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పక్కన నివాసముంట్టున్న దొబ్బల రాములు,కుమారుడు దొబ్బల శంకర్ (22) అతని భార్య దొబ్బల అనిత(19)తో కలిసి ఈనెల 8న ఆదివారం సాయంత్రం 8 గంటలకు బాలాపూర్ నుండి పహాడి షరీఫ్ వైపు బైక్ పై వెళ్తున్నారు. అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఐటెన్ కారులో వెళ్తూ వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ, ఎయిర్పోర్ట్ రెస్టారెంట్ నుండి సుల్తాన్ పూర్ వైపు వస్తుండగా, ఏరో సిటీ సమీపానికి రాగానే తన వాహనాన్ని అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొట్టాడు. దీంతో స్ప్లెండర్ బైకు మరొక్క రైడర్ హోండా బైక్ పైకి దూసుకెళ్లింది. దీని కారణంగా తీవ్ర రక్తస్రావమైన దోబ్బల శంకర్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్య అనితకు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి మొహమ్మద్ ఆరిఫ్ (20)కు కూడా గాయాలయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, క్షతగాత్రులను ఉస్మానియాకు తరలించారు. కారును నిర్లక్ష్యంగా నడిపి, తన కుమారుడి మరణానికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి దోబ్బల రాములు ఫిర్యాదు మేరకు,బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గిరిజన ఆశ్రమపాఠశాలలో అధ్యాపకుల నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): కడ్తాల్ మండలం మైసిగండి ఇంగ్లీష్ మీడియం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆంగ్లము, సోషల్ స్టడీస్ అధ్యాపకులుగా ఒక సంవత్సరం కాంట్రాక్ట్ ప్రాతిపధికన పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తెలిపారు. 2020 జూలై 1నాటికి18యేండ్లు నిండి 39సంవత్సరాల లోపు వయసు కలిగివుండడంతో పాటు స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లము బోధించుటకు సంబంధత సబ్జెక్ట్‌లో పి.జి లేదా డిగ్రీ (బి.ఈడితో పాటు టి.ఈ.టి ) అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ బోధించుటకు పి.జి లేదా డిగ్రీ (బి.ఈడితో పాటు టి.ఈ.టి ) విద్యార్హత కలిగి వుండాలని ఆయన పేర్కొన్నారు. అధనపు అర్హత, బోధనా అనుభవముకు వెయిటేజ్ మార్కులు ఇవ్వబడతాయని, అదే విధంగా కడ్తాల్ మండల వాస్తవ్యులైన అభ్యర్థులకు మొదట ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కలెక్టర్ వివరించారు. అర్హులైన అభ్యర్థులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా 2వ అంతస్తు, సమీకృత కార్యాలయాల సముదాయం, కలెక్టర్ కాంప్లెక్స్ , కొంగరకలాన్ నందు ఈనెల 10 నుండి 18వ తేది లోగా సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎస్.ఏల నియామకానికి దరకాస్తుల వివరాలను సోమవారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చిన్నారి ఉసురు తీసిన

# అక్రమ నీటి సంపు

**మొదటిపేజీ తరువాయి...** ఈ క్రమంలో వట్టినాగులపల్లిలో ఆదివారం మధ్యాహ్నం శ్రీనివాస్ ఈత కొట్టాలని వీపుకు డబ్బా కట్టుకొని కొట్టడానికి సంపులో దిగాడు. ప్రమాదవశాత్తు డబ్బా ఊడిపోవడంతో ఈత రాకపోవడంతో చిన్నారి మృతి చెందాడు. కాగా శ్రీనివాస్ కోసం తల్లిదండ్రులు ఎంత వెతికినా కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో బాలుడు మృతి చెందాడని తెలియడంతో తల్లిదండ్రులకు విషయాన్ని తెలిపారు. బాలుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారి రోధనలు చూసి స్థానికులు సైతం తీవ్రంగా రోధించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నీటి వ్యాపారుల నిర్లక్ష్యమే కారణమా..?

నిబంధనలకు విరుద్ధంగా కేటుగాళ్లు నీటిని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమంగా గుంతలను ఏర్పాటు చేసి నీటి స్టోరేజ్ కోసం ఈ ఏర్పాటును చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన గుంటను గత నెలలో జేసీబీలతో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అయితే అధికారుల కళ్లు గప్పి తిరిగి ఈ నీటి సంపులను నిర్వాహాకులు ఏర్పాటు చేశారు. వారి నిర్లక్ష్యం వల్లనే బాలుడు మృతి చెందాడంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నీటి వ్యాపారస్తులకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# టి.బి. లేకున్నా ఉందని మందులు రాశారు

● మందుల రియాక్షన్ తో మృత్యువు దాకా వెళ్లి వచ్చాను ● రూ. 4 నుంచి 5 లక్షలు ఖర్చయ్యాయి ● ఆర్థిక సహాయం చేసి ఆదుకోండి ● టెస్లా డైగ్నోస్టిక్ మరియు లీల ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి ● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని వేడుకొంటున్న భాదితురాలు స్వాతి వెంకటేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)ః లేని వ్యాధిని ఉందని చెప్పి డాక్టర్లు మందులు రాస్తే, ఆ మందులు మింగిన పాపానికి మృత్యువు దాకా వెళ్లి బయట పడిన మేడ్చల్ పట్టణానికి చెందిన ఓ మహిళ, లక్షలాది రూపాయలు గుంజిన ప్రైవేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నది. సోమవారం ఆమె జిల్లా కలెక్టరేట్ కు వచ్చి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘు నాథ స్వామిని తన భర్త వెంకటేష్ తో కలిసి వినతి పత్రం సమర్పించి, సదరు ప్రైవేట్ ఆసుపత్రుల పై విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని కోరింది. ఈ మహిళ నుంచి విలేకరులు వివరాలు సేకరించగా, పూర్తి వివరాలు వెల్లడించింది.

**ఆ వివరాలు ఇలా:**

మేడ్చల్ పట్టణం ఉమా నగర్ కు చెందిన బండ స్వాతి (భర్త వెంకటేష్ ) ఏప్రిల్ లో జ్వరం వచ్చిందని చెప్పి మేడ్చల్ లోని లీలా హాస్పిటల్ లో చేరింది. దీనితో, లీలా హాస్పిటల్ యాజమాన్యం పరీక్షల నిమిత్తం టెస్లా డయాజ్ఞస్టిక్ సెంటర్ కు పంపించింది. ఆ సెంటర్ స్వాతికి టి.బి ఉండవచ్చని రిపోర్ట్ ఇచ్చింది. ఆ రిపోర్ట్ ఆధారంగా స్వాతి మేడ్చల్ ప్రభుత్వ డాక్టర్లను ఆశ్రయించింది. అలాగే, ప్రభుత్వ డాక్టర్లు మందులు రాసి ఇవ్వడంతో వాటిని వాడింది. అయితే, వాటిని వాడిన రోజులు స్వాతి తీవ్ర వాంతులు, విరోచనాలు, దద్దులతో తీవ్ర అస్వస్థతకు గురై ఇబ్బందులు పడింది. దీనితో భార్య భర్తలు ఇద్దరూ పలు ధవఖానలు తిరిగినా ఏ ఆసుపత్రులు చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీనితో ఆమె తిరిగి సురారం లోని మల్లారెడ్డి హాస్పిటల్ ను ఆశ్రయించగా అక్కడ అన్ని పరీక్షలు చేసి, నీకు టీ.బీ లేదనీ చెప్పారు. అయితే, ఇన్ని రోజులు హాస్పిటల్స్ తిరిగిన స్వాతికి దాదాపు నాలుగైదు లక్షల ఖర్చు అయ్యాయి. దీనితో ఆ కుటుంబం అప్పుల పాలైంది. ఈ అప్పుల నుంచి బయట పడడానికి, తన కుటుంబం గడువటానికి ప్రభుత్వం సహాయం చేయాలని స్వాతి కోరుతున్నది. అందులో భాగంగానే సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి ని కలిసింది. తనకి టి.బి.వ్యాధి లేకున్నా ఉందని రిపోర్ట్ ఇచ్చిన టెస్లా డయజ్ఞాస్టిక్ సెంటర్, లీలా హాస్పిటల్ పై చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలని కోరింది.అందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రఘు నాథ స్వామి అట్టి టెస్లా డైగ్నోస్టిక్ కేంద్రం,లీల ఆసుపత్రుల పై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని బాధితురాలు స్వాతి వెంకటేష్ లు మీడియా తో వెల్లడించారు.

# 'వికారం'బాద్ మున్సిపల్

***మొదటిపేజీ తరువాయి...*** ఈ మద్య కాలంలో పాలకులతో పాటు మున్సిపల్ అధికారులు కుమ్మక్కై నిధులను పక్కదారి పట్టింటి భారి ఎత్తున నిధుల కుంబకోనానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

**3 నెలల్లో ముగియనున్న చైర్ పర్సన్ పదవి కాలం..**

వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పదవి కాలం మరో 3 నెలల్లో ముగియనుంది. గడిచిన 5 సంవత్సరాలు వికారాబాద్ మున్సిపల్‌లో అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కొంత కాలం చైర్‌పర్సన్ సీటు కోసం లొల్లి, వివిధ కారణాలతో గత మాజీ ఎమ్మెల్యేకు చైర్‌పర్సన్‌ల మద్య విబేధాలు, తదనంతరం పార్టీ మార్పు, పార్టీ మారిన తరువాత ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు కొనసాగడం.. ఇలా అనేక రకాలుగా మలుపులు తిరిగితూ వికారాబాద్ మున్సిపల్ రాజకీయం కొనసాగుతూ వచ్చింది. ఇలా చోటు చేసుకున్న పరిణామాల కారణంగానే మున్సిపల్‌లో అభివృద్ధి జరగలేదనే చెప్పవుచ్చు. మరోవైపు మున్సిపల్ చైర్‌పర్సన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న పట్టణ ప్రజలు వారు ఆశించినంత అభివృద్ధి జరగకపోవడంతో వారు నిరాశలో ఉన్నట్లు తెలుస్తుంది.

**వార్డులలో రోడ్లన్ని అస్తవ్యస్థం..**

వికారాబాద్ మున్సిపల్‌లో ఉన్న 34 వార్డులు ఉండగా అందులో కొన్ని వార్డులలో మాత్రం రోడ్లే లేవు. ఉన్న మట్టి రోడ్లల్లో ఆ ప్రాంత ప్రజలు ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. కొన్ని వార్డుల్లో అరకొర రోడ్లు ఉన్నప్పటికి ప్రస్తుతం భారీ వర్షాలు పడడంతో అవి కూడా గుంతలమయంగా మారాయి. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలో ఉన్న రోడ్లల్లో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఆటంకంగా మారింది. మరి కొన్ని వార్డుల్లో అక్కడక్కడ సీసీ రోడ్లు వేసినప్పటికి రోడ్ల నిర్మాణ దారులు కూడా రాసిరకంగా వేయడంతో అవి కూడా వేసిన 5 నెలలకే కంకర తేలిన సంఘటనలు కూడా ఉన్నాయి.

**ధారుణంగా డ్రైనేజీ వ్యవస్థ..**

వికారాబాద్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మరీ ధారుణంగా తయ్యారైంది. ఎక్కడ పడితే అక్కడ మ్యాన్‌హోల్స్ ఓపెన్ కావడంతో అందులోనుండి వచ్చే మురికి నీరు రోడ్లపై పారుతూ రోడ్లన్ని అపరిశుభ్రంగా అవుతున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో ఇళ్ల ముందే డ్రైనేజీ పొంగి పొర్లడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ సమస్య ఉందని పట్టణ వాసులు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇస్తే వారు స్పందించని పరిస్థితి. ఎన్నో సార్లు మున్సిపల్ అధికారులకు మొర పెట్టుకుంటే గాని వారు సమస్యను పరిష్కరించే దాఖలలాలు లేవు. దీనికి ప్రధాన కారణం 34 వార్డులకు ఒకే వాహనం ఉండడం. సుమారు 65 వేల మంది ఉన్న వికారాబాద్ మున్సిపల్‌లో నెలకు కోట్లల్లో ఆదాయం వస్తున్నప్పటికి సరైన వాహనాలు లేకపోవడం గమనార్హం.

**కానరాని శాతం పారిశుధ్య పనులు..**

వికారాబాద్ మున్సిపల్‌లో 100 శాతం చెత్త సేకరణ చేస్తున్నారా..?అంటే కాదనే చెప్పవచ్చు. వాస్తవానికి ప్రతి రోజు క్రమం తప్పకుండా ప్రతి వార్డులలోని ప్రతి ఇంటికి తిరిగి చెత్త సేకరణ చేయాలి. ఈ చెత్తను వేరు వేరుగా చేసి డంపింగ్ యార్డుకు తరలించాలి. డంపింగ్ యార్డులో చెత్తకు సంబంధించి యంత్రాలతో ఎరువును తయ్యారు చేయాల్సి ఉంటుంది. దీంతో పరిసరాలు పరిశుభ్రంగా ఉండడమే కాకుండా సీజన్ వ్యాధులు రాకుండా ఉంటాయి. కాని పట్టణంలో దీనికి విరుద్దంగా చెత్త సేకరణ జరుగుతుంది. రెండు వార్డులకు ఒకే చెత్త ఆటో ఉండడం.. అరకొర సేకరించిన తడి పొడి చెత్తను డంపింగ్ యార్డులో ఇష్టానుసారంగా వేయడంతో పాటు చెత్తను కాల్చివేయడంతో తీవ్రమైన కాలుష్యం ఏర్పడి ప్రజలు అనేక రోగాల భారిన పడుతున్నారు. పట్టణ ప్రజలు ఈ మద్య కాలంలో అనేక మంది రోగాల భారిన పడడమే దీనికి ఉదాహారణ. పట్టణంలో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు రోగాల భారిన పడి ఆసుపత్రుల పాలు అవుతున్న సంఘతి తెలిసిందే.

**దయనీయంగా విలీన గ్రామాల పరిస్థితి**

గతంలో వికారాబాద్ మున్సిపల్‌లో విలీనం అయిన ఆరు గ్రామాల పరిస్థి దయనీయ స్థితిలో ఉన్నాయి. ఆ గ్రామాలైన గెరిగెట్‌పల్లి, బూరుగుపల్లి, దన్నారం, కొంపల్లి, మద్గుల్‌చిట్టంపల్లి, గుడుపల్లి, గ్రామాలు మున్సిపల్‌లో విలీనం అయ్యాయి. ఇవి మున్సిపల్‌లో కలవక ముందే ఎలా ఉన్నాయే .. ప్రస్తుతం కూడా అదే మాదిగా ఉన్నాయి. ఆ గ్రామాలలో రోడ్లు, వీధి లైట్లు, డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉండడంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారు. వీలీనమైన గ్రామాలలో పాలకులు కూడా సవితితల్లి ప్రేమ చూపెట్టడంతో ఆ గ్రామాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. మున్సిపల్‌లో కలిస్తే తమ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని భావించిన ప్రజలు ప్రస్తుతం తీవ్ర నిరాశలో ఉన్నారు. మున్సిపల్ నుండి తమ గ్రామాలకు ఇంత వరకు ఎలాంటి నిధులు లేవని.. మళ్లీ గ్రామ పంచాయతీగా మార్చాలని తాజాగా జిల్లా కలెక్టర్‌ని కలిసిన విషయం తెలిసిందే.

## ప్రజా వాణిలో వచ్చిన అర్జీలను
# వెంటనే పరిష్కరించాలి

● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ,అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)ః ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 89 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణి బుధవారంకు వాయిదా...ప్రజలు గమనించాలితెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో హైదరాబాదులోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం వాయిదా వేసి బుధవారం, అనగా ఈ నెల 10న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం 11వ తేదిన జరుగుతుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు ఏవైనా అర్జీలు ఇచ్చేవారు ఇట్టి మార్పును గమనించి మంగళవారానికి బదులుగా బుధవారం వెళ్లాలని కలెక్టర్ సూచించారు.



జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఏఆర్ క్వాటర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవలన్నారు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09)ః**

## ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన
# కాళోజీ కృషి మరువలేనిది

***మొదటిపేజీ తరువాయి...***

సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేఖంగా పోరాటం సల్పిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు.జయంతి వేడుకలో సామాజిక కార్యకర్తలు బందప్ప నర్సప్ప గౌడ్, సంగీతపు రాజలింగం లు కాళోజీ జీవన శైలి, కవిత్వంలో ఆయన వాడిన పదజాలంపై కవితా సంపుటితో వివరించారు. ఈ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతరావు, బీసీ, ఎస్సీ అభివృద్ధి అధికారులు ఉపేందర్, మల్లేశం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం శామీర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో తెలంగాణ భాష గొప్పతనాన్ని, కాళోజీ నారాయణరావు చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు.

విద్యార్థులు తెలంగాణ భాష, యాసల గొప్పతనాన్ని తెలుపుతూ పాటలు, ఉపన్యాసాలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. చేతన, తెలుగు అధ్యాపకులు డా. వి. హర్షిత, వి. మేఘ స్రవంతి, జి. ధనవేని, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

▶▶ 42 శాతం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

▶▶ సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటికెల శ్రీహరి ▶▶ కందుకూరులో విలేకరుల సమావేశంలో వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ కటికెల శ్రీహరి అన్నారు. సోమవారం కందుకూరు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా బీసీల అభివృద్ధి శూన్యమన్నారు.బీసీ జాతి బిడ్డలు బీసీ హక్కుల సాధనకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నాయంటే ప్రశ్నార్థకంగా ఉందని ఆయన అన్నారు. మాజీ ప్రధానమంత్రి వి.పి.సింగ్ హయంలో మండల్ కమీషన్ రిజర్వేషన్లు వివిధ ఒత్తిళ్ళ మధ్య మొక్కుబడిగా అమలు అయ్యాయని తెలిపారు. బీజేపీ పార్టీ ఓబీసీగా నరేంద్రమోడి ప్రధానమంత్రిగా 2014 ఎన్నికల్లో ముందుకు వచ్చిన బీసీ మంత్రాన్ని వాడుకున్నారని కాని దానితో ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ సమగ్ర కులగణన జరగాలని, దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని, దేశంలో మొత్తం రిజర్వేషన్లు 75 శాతం పెంచేందుకు జాతీయ పార్టీ సిద్దంగా ఉందని తెలిపారని అన్నారు. అదే తరుణంలో తెలంగాణలో 42 శాతం అమలు చేస్తామని 2023-24 ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, కర్నాటక ముఖ్యమంత్రి, పార్లమెంట్ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలు కామారెడ్డిలో బీసీ రిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. స్థానికల ఎన్నికల లోపే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాటవేసే దోరణిలో అలోచన చేస్తే బీసీ నాయకులు, బీసీ సమాజంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జీ కె.కోటేశ్వర్, కందుకూరు, మహేశ్వరం మండలాల అధ్యక్షులు పొడిపల్లి రమేష్, కాకి అజయ్, గ్రామ అధ్యక్షుడు అల్లె నర్సింహ, తేరేటి అంజయ్య, డి,యాదగిరి, ఎం.సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దశలో ఆదిభట్ల మున్సిపాలిటీ

**సిసి రోడ్లు ప్రారంభించిన చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి దశలో ముందుకు దూసుకెళుతుందని మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఆదిభట్ల మున్సిపాలిటీలో మంగళపల్లి పటేల్ గూడ 12వ వార్డులో శివారెడ్డి కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణాన్ని భూమి పూజ చేసి 5 లక్షల నిధులతో పనులు ప్రారంభించడం జరిగింది. అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే సహకారంతో ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. ప్రతి వార్డుల్లో దశలవారీగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ నారాని మౌనిక సుధాకర్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు కాలనీవాసులు సాయి, శ్రీరామ్, శ్రీనివాస్, రవి, ధనరాజు,నారాయణ, శివం, భాషమ్మ, శ్రీశైలం, నరసింహ, సత్తయ్య, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# చేవెళ్లను మున్సిపాలిటీగా చేయాలి

▶▶ మున్సిపాలిటీలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక నిధులు ▶▶ మున్సిపాలిటీ అయితే వేగంగా అభివృద్ధి ▶▶ బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 9)ః చేవెళ్లను మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీజేపీ యువనాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న చేవెళ్లను మున్సిపాలిటీగా చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. పార్లమెంట్ కేంద్రం, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న చేవెళ్ల మున్సిపాలిటీగా లేకపోవడంతోనే అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ పరిధిలన్ని మున్సిపాలిటీలుగా ఉన్నాయని చేవెళ్ల మాత్రం గ్రామపంచాయతీగానే కొనసాగుతుందన్నారు. మున్సిపాలిటీగా ఏర్పాటైతే మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వందల కోట్ల నిధులు అభివృద్ధి కోసం వస్తాయన్నారు. మున్సిపాలిటీగా ఉంటే కంపెనీలు, పెద్ద పెద్ద షాపింగ్ కాంప్లెక్స్, వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతారన్నారు. కొందరు స్వార్థ రాజకీయాల కోసం మున్సిపాలిటీని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే చొరవ తీసుకుని చేవెళ్లను మున్సిపాలిటీగా చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల పార్లమెంట్ కేంద్రం, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉండడంతో చేవెళ్లను మున్సిపాలిటీగా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో చేవెళ్లను మున్సిపాలిటీగా చేస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రకటన కూడా ఇచ్చారని ఈసందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో చేవెళ్లను మున్సిపాలిటీగా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరానికి చాలా దగ్గరలో ఉన్న చేవెళ్ల మున్సిపాలిటీగా మారితే గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీగా మారితే గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు అనేక ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పాటు అయితే గ్రామ పరిసర ప్రాంతాలు చాలా వేగంగా అభివృద్ధి చెందుతాయని, మున్సిపాలిటీ ఏర్పాటును ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మున్సిపాలిటీకి నిధులు విడుదల చేస్తాయన్నారు. అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరుగుతుందన్నారు.



## తెలంగాణ పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన పామేన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) :టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన బీమ్ భరత్ గారు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు వీరితో పాటు చేవెళ్ళ నియోజక వర్గంలోని శంకర్ పల్లి, షాబాద్ , నవాబ్ పెట్ ,మొయినాబాద్ , చేవెళ్ళ మండలలోని భారీ సంఖ్యలో పెద్దలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 09)ః ప్రజాకవి, తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతినిధి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రదీప్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొని కాళోజి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళోజి తెలంగాణ ప్రజల కోసం తన కలం తో రాసిన జ్ఞాపకాలను గుర్తుచేస్తుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ సంజయ్, కౌన్సిలర్సు, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గణేష్ నిమజ్జనం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):వినాయక నవరాత్రులను పురస్కరించుకొని నేటితో మూడు రోజులు గడుస్తుండడంతో జల్ పల్లి పెద్ద చెరువులో భక్తులు గణేష్ నిమజ్జనం ప్రారంభించారు. సోమవారం జల్ పల్లి చెరువులో జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీ తదితర ప్రాంతాల నుంచి చిన్ని గణపయ్యలను తెచ్చి చెరువులో నిమజ్జనం చేశారు జై బోలో గణేష్ మహారాజ్ అంటూ,వినాయకునికి జై జైలు పలికి గణనాథుడిని గంగమ్మ ఒడికి పంపారు.

# బీజేఎంసీలో మహిళా కార్పొరేటర్‌కు అవమానం

**– అభివృద్ధి పనుల్లో పిలిచి అవమానించారంటూ నిరసన తెలిపిన కారొపరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మహిళా కార్పొరేటర్‌కు అవమానం జరిగింది. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 13 వ వార్డులో రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజును అధికారులు ఆహ్వానించారు. కార్పొరేటర్ రాకముందే రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈలోపే కార్పొరేటర్ ప్రారంభోత్సవ స్థలానికి చేరుకొని అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో ఇతర కార్పొరేటర్ జోక్యం చేసుకొని కార్పొరేటర్ మాలతీ నాగరాజ్‌ను సముదాయించడంతో శాంతించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాలతీ నాగరాజు మాట్లాడుతూ.. తమ వార్డులో పరిధిలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు తమను 10.30 గంటలకు రమ్మని అధికారులు చెప్పారన్నారు. కానీ 10.20 నిమిషాలకే పనులు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. కేవలం తాము బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్‌ను కాబట్టే అవమానించారని మండిపడ్డారు. తాము మొదటి నుంచి బీఆర్‌ఎస్ పార్టీలోనే ఉన్నామని, బీఆర్‌ఎస్ పార్టీ నుంచే గెలిచి పార్టీలోనే కొనసాగుతున్నామని ఉద్ఘాటించారు. తమ స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారలేదని గుర్తు చేశారు. పార్టీని ప్రజలు మోసం చేసి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారిన స్థానిక ఎమ్మెల్యే ఆయన అనుచర నాయకులు తమను కావాలనే అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, రాబోవు కాలంలో ఇలాంటి ఊసరవెల్లి నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# ధాత్రి కాలనీలో ఘనంగా వినాయక చవితి సంబరాలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ రర్డులో ఉన్న ధాత్రి హుడా లే అవుట్ కాలనీలో వినాయక చవితి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం పూజా కార్యక్రమాల అనంతరం జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ ఉత్సవాల కోసం ఏర్పాటైన కమిటీలో ఎం.శివరామిరెడ్డి, కొండా ఆనంద్‌రెడ్డి, కొంపెల్ల కామేశ్వర్‌రావు, వల్లపురెడ్డి, భాస్కర్‌రెడ్డి, అయినాల కృష్ణారావు, కొత్త రాజవర్ధన్‌రెడ్డి, ఎం.బార్గవి, కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి, కేతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు సభ్యులుగా ఉన్నారు.



## గ్రామీణ భాగ్యస్వామ్య విశ్లేషణాత్మక సదస్సులో

# రైతులకు అవగాహన సదస్సు

● ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,వ్యవసాయ కళాశాల పాలెం



యాలాల మేజర్ న్యూస్: (సెప్టెంబర్ 09)ః మండలం పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల పాలెం బిఎస్సి అగ్రికల్చర్ ఫైనల్ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాకేశ్,సాయికుమార్,రాజు జయ ప్రకాష్.గ్రామీణ భాగస్వామ్య విశ్లేనత్మక సదస్సులో భాగంగాగ్రామ భూభాగా పటం చపాతీ పటం కాల క్రమం కాలనుగున విశ్లేషణ గ్రామ వనరుల వంటీ అంశాల మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఏరువాక కేంద్రం తాండూరు కో–ఆర్డినేటర్ టి.లక్ష్మణ్ శాస్త్రవేత్త,సి.యమున ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అధిక వర్షాల వలన దెబ్బతిన్న వరి పత్తి పంటలలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ శాతం వరి పైర్లు దుబ్బుచేసే దశ నుండి అంకురం చిరుపొట్ట దశల్లో ఉన్నాయి.ముందుగా నాట్లు వేసిన కొన్ని జిల్లాలలో మాత్రమే పూత దశలో ఉన్నాయి,అయితే విస్తారంగా కురిసిన వర్షాల వల్ల చీడపీడల ఉధృతి అధికంగా ఉంటుందని అన్నారు. కావున,రాబోయే నెల రోజులు మరింత అప్రమత్తంగా ఉండి పంటను ఎప్పటికప్పుడు గమనిస్తూ చీడపీడలను తొలిదశలోనే గుర్తించి,ఉధృతి ఆర్థిక నష్టపరిమితి స్థాయి దాటితే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ అధిక వర్షాల కారణంగా ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సుడిదోమ ఉధృతి అధికంగా ఉండే అవకాశం ఉంటుందని, కనుక నివారణ చర్యలను రైతులకు సూచించడమైనది గా తెలియజేశారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా దుబ్బుచేసే దశ నుండి చిరుపొట్ట దశలో అధికంగా ఆశిస్తుందని అన్నారు.

పూతదశలో ఉధృతి అధికమయితే దిగుబడిపై గణనీయమైన ప్రభావం చూపుతుందని ఈ తెగులు యొక్క లక్షణాలు తొలిదశలో పోషక లోపాలకు కొంచెం దగ్గరగా ఉంటాయని,కావున లక్షణాలపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎండాకు తెగులు ఆశించినప్పుడు అకులపైన పసుపు రంగు నీటి డాగు మచ్చలు ఏర్పడి,అంచుల వెంబడి అలల మాదిరిగా పై నుండి క్రిందకు వ్యాప్తి చెంధి, అకుల కొనల నుండి అంచుల వెంబడి ఎండిపోవడం ప్రధాన లక్షణం అన్నారు. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం వలన తాత్కాలికంగా నిలిపివేయవచ్చన్నారు. మొక్కల యొక్క ఆకులు రంగు కోల్పోవడం కాంస్య లేదా ఎర్ర రంగులోకి మారుతాయి. తరువాత మొక్కల కణజాలం నిర్జీవమవుతుందని రైతులకు తెలియజేశారు. వేగంగా పెరిగే మొక్కలు మరియు అధికంగా పై ఆకులు మరియు అధిక మొత్తంలో పత్తికాయలు ఉన్న మొక్కలలో ఈ రుగ్మత బాగా అధికంగా ప్రభావం చూపిస్తుంది అన్నారు అనంతరం పత్తి పంటలో కాయలు మరియు ఆకులు ముందుగానే రాలిపోవడం లేదా కాయలు విచ్చుకపోవడం జరగవచ్చని అన్నారు. వర్షపాతం తగ్గిన అనంతరం మొక్కలు కోలుకోవచ్చని కానీ దిగుబడి మాత్రం తగ్గుతుందని, పొలంలో నీరు నిలువ ఉండకుండా మరుగు నీటిని పత్తి నుండి తొలగించాలని, తొలగించిన తర్వాత 20 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు సూచించారు,. నివారణ గాను రైతులు సాధ్యమైనంతవరకు మొక్కల వేరులకు గాలి తగిలేటట్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, బసి రెడ్డి,గోపాల్, కృష్ణ, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుల పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోమవారం నాడు సాయంత్రం వినాయకుల పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తాండూరు టౌన్ లో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాల దగ్గరకు వెళ్ళి వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ వినాయకుల దగ్గర పూజలు నిర్వహించారు పూజారులు కూడా ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతలతో కలిసి ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి వినాయకులను సందర్శించారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని ఎంఎల్ఏ ఈ సందర్భంగా



వినాయక పూజలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఘనంగా మంచి వాతావరణంలో వేడుకలు జరుపుకుంటారు అని మంచి పేరు ఉన్నదని ఆయన అన్నారు.

# పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

● నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09) : ఇంజనీరింగ్ విద్యార్థులు తమ జీవనశైలిలో క్రమశిక్షణ, పట్లుదల, సమయ పాలన అలపర్చుకుంటే ఉన్నత లక్ష్యాలను అధిగమించవచ్చని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పరిధిలోని దివ్యానగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నల్ల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గడిచిన సమయం తిరిగిరాదు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని, స్వీయ క్రమశిక్షణతో పాఠ్యాంశాలపై పటు సాధిస్తూ విషయ పరిజ్ఞానాన్ని పెపోందించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ఇప్పటితో బాధ్యత తీరిపోలేదని, విద్యార్థులు వారి లక్ష్యం దిశగా ముందుకు సాగడానికి ఆధ్యాపకులతో పాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమని గుర్తు చేశారు. అన్ని రంగాలలో రాణించడానికి కావాల్సిన అన్ని వసతులు యాజమాన్యం కల్పిస్తుందని తెలిపారు. ఇంజనీరింగ్ దశలోనే జీవితంలో ఉన్నత లక్ష్యయాలను ఏర్పర్చుకొని అదిశగా సాదన చేయాలని తెలిపారు. నిత్య సాధనతోనే విజాయలు సొంతమైతాయని అన్నారు. అంతకు ముందు విద్యా సంస్థల డైరెక్టర్ దివ్య నల్ల మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో చేరిన ప్రతి విద్యార్థి చదువు పూర్తి చేసే లోపు తము ఉన్నత స్థానంలో ఉండే విధంగా లక్ష్యం ఏర్పర్చుకోవాలని సూచించారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఏక కాలంలో బిటెక్‌తో పాటు మాస్టర్ డిగ్రీ చేసే విధంగా వివిధ అంతర్జాతీయ సంస్థల తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. బహుల జాతీ సంస్థలతో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం విద్యార్థులకు అత్యుత్తమ నైపుణ్యతను పెంపోందించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. సమయం ఎంతో విలువైనది దానిని వృదా చేయకుండా, సామాజిక మాధ్యమాలకు, మత్తు పదార్థలకు దూరంగా ఉంటూ పాఠ్యంశాలలో నైపుణ్యత సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్ల మల్లారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటి చైర్ పర్సన్ సంధ్యావళి కెతిరెడ్డి, నల్ల మల్లారెడ్డి ఫౌండేషన్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ స్నేహా నల్ల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.వి రమేష్, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ఓరియంటేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు.

## శుక్రవారం,మంగళవారం నిర్వహించే

# ప్రజావాణి 11కు వాయిదా..

●జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్09)ః మహాత్మా జ్యోతి బా పూలే హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి శుక్రవారం, మంగళవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల (సెప్టెంబర్ 11) కు వాయిదా వేసినట్లు ప్రజాపాలన ప్రత్యేక అధికారి డి.దివ్య తెలిపారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సందర్భంగా ఈ నెల 10 న ప్రజాభవన్‌లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ప్రజావాణిని బుధవారానికి మార్చినట్లు, ఈ విషయాన్నీ అర్జీదారులు గమనించగలరని ఆయన తెలిపారు.

# ముదిరాజ్ కుటుంబాలకు అండగా ఉంటాం



ఆర్థిక సహాయం అందిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)ఃకుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామానికి చెందిన దారామోని రామచంద్రయ్య ముదిరాజ్ అత్త తొంబ సాయమ్మ ఆదివారం మధ్యాహ్నం అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న ముదిరాజ్ సంఘ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. చాపలగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పేర్కంపల్లి మొగులయ్య, చిట్టెల ఎంకప్ప, గాదె వెంకటయ్య,గండి భీమయ్య,పేర్కంపల్లి బాలయ్య, గుంటి యాదయ్య, కోడిమే యాదయ్య,గుంటి నర్సింలు,గండి, కొండ రాములు,పగిడాల బసప్ప, గండి ఆంజనేయులు, గుంటి సాయిలు,కొడిమి రాములు, చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



అవగాహన కల్పిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09)ఃఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. పరిగి ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణాశ్రీ ఆదేశానుసారం సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో టిఎస్ఆర్టిసి గమ్యం యాప్, కార్గో లాజిస్టిక్, పెళ్లిలకు బస్ బుకింగ్ వంటి ఆర్టీసీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనంత్తయ్య, కృష్ణయ్య, బాలకిష్టయ్య, సోమలింగం, షర్ఫుద్దీన్, విలేజ్ బస్ ఆఫీసర్ చంద్రయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు సీజ్ చేసిన ఇసుక వేలం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 9): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని దుప్‌చర్ల గ్రామంలో అక్రమంగా కొన్ని రోజుల క్రితం నిల్వ చేసిన 30 ట్రాక్టర్‌ల ఇసుకను రెవెన్యూ, పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను బుధవారం గ్రామంలో వేలం వేయనున్నట్లు తహసీల్దార్ పద్మావతి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు గ్రామంలో టన్ను ఇసుకకు రూ.600 చొప్పున వేలం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు మాత్రమే పంపిణీ చేయాలి : మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి

▶▶ 111 జీవోను వెంటనే రద్దు చేయాలి : మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ ▶▶ 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం ▶▶ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్ ▶▶ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు మాత్రమే ఇవ్వాలి ▶▶ మున్సిపల్ పార్టీ ఇంచార్జ్ వాసుదేవ్



శంకరపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 9) శంకర్పల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిజమైన అర్హులకు మాత్రమే పంపిణీ చేయాలని మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి లో బిజెపి నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గతంలో స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఇచ్చారని, మిగిలిన ఇండ్లను స్థానికులలో నిజమైన అర్హులకు మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 1512 ఇండ్లకు గాను 1462 ఇండ్లను స్థానికేతురులకు ఇచ్చారని, మిగిలిన 150 ఇళ్లను మండలం మరియు మున్సిపల్ లోని నిజమైన అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. గతంలో కూడా తాను ఈ విషయంపై స్థానికులకు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ఇప్పుడు మిగిలిన మున్సిపల్ లో ఇళ్లను కూడా కొందరు స్వార్థపరులు అర్హులకు కాకుండా తమ వారికి ఇవ్వడానికి అవకతవకలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో నిజమైన అర్హులకు కాకుండా పాల్పడితే మున్సిపల్ కార్యాలయాన్ని మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు కొందరు నాయకులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలకు పాల్పడుతున్నారని, ఈ విషయంపై ప్రజల తరఫున తాము పోరాటం చేస్తామని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు 111 జీవోను ఎత్తివేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక 111 జీవోను ఎత్తివేయమని చెప్పడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ అన్నారు. 111 జీవో ఎత్తివేయకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలోకి రాకుండా ప్రజలతో తాము పోరాటం చేస్తామని బిజెపి సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలు అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ఒక్క గ్యారెంటీ కూడా ప్రజలకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని బిజెపి పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్ అన్నారు. 6 గ్యారంటీల విషయంలో రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలంలో స్థానికులకు కాకుండా వేరే వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయిస్తే తాము ఏ పోరాటానికైనా సిద్ధమని బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ అన్నారు. మున్సిపాలిటీలో కొందరు కాంగ్రెస్ నాయకులు తమ వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడానికి చూస్తున్నారని, కులమత బేధాలు లేకుండా అర్హులకు కాకుండా వేరే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ఈ విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఇల్లు లేని ప్రజలు ఈ విషయంపై అధికారులను నిలదీయాలని ఆయన అన్నారు. గతంలో సబితా రెడ్డి నగర్లో కేటాయించిన 600 ఇండ్ల స్థలాలను ఎన్టిపిసి వారు లాక్కున్నారని, అందులో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల కోసం తాము ఎల్లప్పుడూ ప్రజల తరఫున పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, మా శెట్టి పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మకూరి మహేష్ కుమర్ గౌడ్‌కు కందుకూరు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ అధ్యక్షులు సబావత్ కృష్ణ నాయక్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరికొండ పాండు, ఖాజామొయినుద్దీన్, బుక్క పాండురంగారెడ్డి, సరికొండ జగన్, వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, రవి, విస్లావత్ శ్రీనునాయక్, శేఖర్, రహీస్, శేఖర్, కృష్ణ, బాలరామ్, గాదే కుమార్‌లు పాల్గొన్నారు.

# ఓపీఎస్ పునరుద్ధరణ అయ్యేవరకు అవిశ్రాంత పోరాటం

★టీఎస్‌యుటీఎఫ్ జిల్లా నాయకులు జగన్నాథ శర్మ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): ఓపిఎస్ పునరుద్ధరణ అయ్యే వరకు అవిశ్రాంత పోరాటం చేస్తామని టీఎస్ యుటీఎఫ్ జిల్లా నాయకులు జగన్నాథ శర్మ, కల్పనలు అన్నారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలలో యుటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటిచాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల జూలై నెల జీతాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎడ్ల కల్లేష్, ప్రధనకార్యదర్శి జె.బుగ్గరాములు, కార్యదర్శి నాసీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం సాక్షిగా గండిపేట్ కాలువలో మట్టి పూడ్చివేత

▶▶ గూట్లో రాయి తీయలేనోళ్లు ఏట్లో రాయి తీస్తారా అన్న చందంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు ▶▶ పూడ్చివేతలను అడ్డుకోవాలంటూ కోరుతున్న స్థానికులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : కళ్ల ముదం ఉన్న కాలువ పట్టపగలే కబ్జాకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు కాపాడలేకపోతున్నారు. మిగతా చోట్ల పరిస్థితి ఎలా ఉన్నుపటికీ సాక్షాత్తు త హశీల్దార్ కార్యాలయం ఎదుటే పూడ్చివేతలు జరుగుతున్నాయి. అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఎక్కడో కాలువలు, కుంటలు కబ్జాలకు గురైనా చర్యలు తీసుకోని అధికారులు.. వారి కార్యాలయం ఎదుటే ఉన్న గండిపేట్ చెరువు కాలువ అన్యాక్రాంతమవుతుంటే కనీసం కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. గండిపేట్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట గండిపేట్ చెరువు నిండి అందులో నుంచి అలుగు పారే కాలువ కొంత మందికి అడ్డుగా ఉందని పట్టపగలే కొందరుమట్టిని పోసి పూడుస్తున్నారు. ఈ కాలువ మీది నుంచే ప్రతి రోజు రాకపోలకు సాగించే మండల తహశీల్దార్ ఈ కాలువ కబ్జాకు గురవుతుందని గ్రహించలేకపోవడం హాస్యాస్పదమని వారు మండిపడుతున్నారు.



గూట్లో రాయి తీయలేనోళ్లు ఏట్లో రాయి తీయడానికి వెళ్లినట్లుగా అధికారుల పని తీరు ఉందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు నిద్రమత్తును వీడి తమ కార్యాలయం ముందున్న కాలువను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# గుంతలను పూడ్చిన ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 9): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్–బీజాపూర్ రహదారి చిట్టంపల్లి నుంచి మీర్జాగూడ వరకు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన ఆలూర్ ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు స్వంత నిధులతో చిట్టంపల్లి గేట్ నుంచి మీర్జగూడ గేట్ వరకు ఏర్పడిన గుంతలను ట్రాఫిక్ పోలీసుల సహకారంతో సిమెంట్, కంకరతో పూడ్చారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా కృషి చేసిన ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు శేఖర్, చిన్న, చించలం రాజు, తలారి రమేష్, నాని, ముకురం రాజు, శ్రీకాంత్, నవీన్, మహేశ్, డప్పు రాజు, టీచర్ రాజు, శేఖర్, రాహుల్, ప్రశాంత్, పృధ్వీరాజ్‌లను పలువురు అభినందించారు.

# ధన్నారం శ్రీనువాస్‌కు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కందుకూరు మండలం లేమూర్ గ్రామానికి చెందిన ధన్నారం శ్రీనివాస్‌కు 2024 సంవత్సరం లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు వరించింది. మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కవులు, కళాకారులు, ఉపాధ్యాయుల సమక్షంలో కవితలు, పద్యాలను అలరిస్తూ, ఉపాధ్యాయులను కీర్తిస్తూ, ఉపాధ్యాయ వృత్తిని గురించి తన రాసుకున్న పద్యాలను వినిపించి వారి కరత్వాల ధ్వనులతో అవార్డు,దృవ పత్రం అందుకున్నట్లు శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. సాహిత్య రంగంలో ఇప్పటి వరకు కవిసమ్మేళనాలలో పాల్గొని సన్మానాలు,ప్రశంసా పత్రాలు పొందానని, సేవా సంస్థ నిర్వహించిన వేయి మంది కవులలో తాను ఒక డిగా పాల్గొని కవితలు వినిపించి " తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అందుకున్నానని తెలిపారు. శ్రీనివాసుని మాట సిరుల మూట అను మకుటంతో శతకం రాస్తున్న పేర్కొన్నారు. విద్యాదీపాన్ని వెలిగించిన లేమూర్ వాస్తవ్యులు బుచ్చిరెడ్డిని, విద్యనేర్పిన గురువులు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఋణపడి ఉంటానికి ఆనందం వ్యక్తం చేశారు.

# మాజీ సర్పంచ్ మల్లేష్ సేవలు మరువలేనివి



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 09): మండల పరిధిలో మల్కిజ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వరికుప్పల మల్లేష్ ఆయన చిత్రపటానికి వేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దిశ కర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ సర్పంచ్ దేరంగుల రాజు హాజరయ్యారు. సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఏర్పడిన తొలి సర్పంచ్ ఎన్నికయ్యారు. గ్రామానికి ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తోడ్పడ్డాడు. ఆయన సేవలను వడ్డెర సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు గుండెల్లి .మల్లేష్ , పోలీస్ జందార్ దేరంగుల.జంగయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామా వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగులపాండు, నాయకులూ వరికుప్పల వెంకటేష్ , విజి రామకృష్ణ ,వి .ఈధయ్య ,డి . నారాయణ , నందీశ్వర్ , వి .వెంకటేష్ , డి .స్వామినాథ్ , జి .సత్య నారాయణ , డి .మల్లేష్ , వి ,గోవర్ధన్ ,జి .రంగయ్య ,లాలయ్య ,డి .గణేష్ , వి .శ్రీకాంత్ , డి .పాండు , డి ,రమేష్ ,వి .రమేష్ .. తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలంలో కొండచిలువ ప్రత్యక్షం

- భయంతో పరుగులు తీసిన ప్రజలు - రైతులు కట్టే సహాయంతో అటవీ ప్రాంతానికి వదిలిన వైనం



యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): మండల పరిధిలో కురుమిద్ద గ్రామానికి చెందిన పెద్ద చెరువు సమీపంలో గోపిరెడ్డి కిషన్ రెడ్డి వ్యవసాయ పొలంలో సుమారు 15 ఫీట్ల కొండచిలువ ప్రత్యక్షమైంది. కొండచిలువ కనపడడంతో రైతులు, గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రైతులు వెంటనే గ్రామస్తులకు ఫోన్ చేయడంతో హుటాహుటిన పొలానికి చేరుకొని, రైతులు కట్టే సహాయంతో కొండచిలువను అటవీ ప్రాంతంలో వదిలారు. అప్పుడు ప్రజలందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఆర్.ఆర్.ఆర్‌తో రైతులు ఆందోళన

## అభివృద్ధి మాట దేవుడెరుగు.. ఎకరం-రెండెకరాల రైతుల పరిస్థితి ఏంటి : బాధిత రైతులు




పూడూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): త్రిబుల్ ఆర్ తో అభివృద్ధి మాట దేవుడు ఎరుగు ఎకరం-రెండే ఎకరాలు ఉన్న రైతుల పరిస్థితి ఏంటని రైతులు అంజిరెడ్డి భూపతిరెడ్డి అన్నారు మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి పోతిరెడ్డి గూడ మిట్ట కంకల్ బార్లపల్లి తదితర గ్రామాల మీదుగా త్రిబుల్ ఆర్ వెళ్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోనే అత్యధికంగా కూరగాయలు పండించే రేగడి మామిడిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భూమిని నమ్ముకుని జీవిస్తున్నామని అన్నారు ఎకరం-రెండెకరాల రైతులు త్రిబుల్ ఆర్ తో వారి బతుకు చిత్రమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు అప్పులు చేసి బోరు బావులు వేయించుకొని పంటలు సాగు చేసి జీవనం సాగిస్తుంటే త్రిబుల్ ఆర్‌లో మా భూములు పోతాయేమో అని భయం భయంగా ఉందని తెలిపారు మాకు ( రైతులకు) తెలియకుండానే హద్దులు నాటి వాటిపై మార్కింగ్ చేయడంతో ఆందోళన చెందుతున్నారు అభివృద్ధి పేరిట నల్ల బంగారం లాంటి మా పొలాలను తీసుకోవద్దని అవసరమైతే బీడు భూములు బంజర భూములు ఉన్న ప్రాంతాల నుండి త్రిపుర రోడ్లు వేసుకోవాలని రైతులు సూచించారు అభివృద్ధి పేరుతో పేద రైతుల పొట్ట కొట్టకూడదని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం పునరాలోచించి పంట పొలాల నుండి కాకుండా వేరే ప్రాంతాల నుంచి త్రిబుల్ ఆర్ వెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, అనంతరెడ్డి, ఎల్లారెడ్డి, రఘురాం రెడ్డి, శంకరయ్య, బుచ్చయ్య, ఈశ్వరయ్య, కిష్టయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణం నరకప్రాయం

- రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన
- వర్షానికి జలమయంగా మారిన రోడ్లు
- పట్టించుకునే నాథుడే లేడు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్



పూడూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): గత కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ అన్నారు సోమవారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 10-12 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయంగా మరి ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది కరంగా ఉందని అన్నారు ప్రభుత్వానికి, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగు చేయాలని కోరారు లేనిపక్షంలో కంకల్ నుంచి చిట్టంపల్లి గేట్ వరకు పెద్ద ఎత్తున నిరసన, ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, గ్రామ శక్తి కేంద్రం ఇంచార్జి విటల్, అశోక్, శివకుమార్, మేకల చంద్రశేఖర్, శ్రీను, గ్రామస్తులు జంగయ్య, నారాయణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి



నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 9): తెలంగాణ యాస, భాషపై అత్యంత ధృఢమైన విధానాన్ని వ్యక్తపర్చిన కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.వి.నరేశ్‌రాజ్, అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, కవి, రచయిత మాసాని వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో అన్యాయాన్ని వ్యతిరేకించిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఒక సిరా మరక లక్ష మెదళ్లను ఆలోచింపజేయాలని, పుట్టుక నీది, చావు నీది కానీ బతుకుంతా ఈ ప్రజలది అని కాళోజీ నారాయణరావు చాటి చెప్పారన్నారు. తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా జీవితాన్ని గడుపుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన రచనల ద్వారా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. కవిత్వాలతో ప్రజాకవిగా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమం నడిపిన ప్రజావాదిగా ఖ్యాతి గడించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, కళాకారుడు బాలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నంను కలిసిన డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్

## మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ్

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):

మాజీ మంత్రి, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని సోమవారం నాడు ఉమ్మడి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

హైదరాబాద్ నగరంలోని పట్నం నివాసంలో రవి గౌడ్ కలసి మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు చెప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. రవి గౌడ్ కొత్తగా ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పలువురిని మర్యాద పూర్వకంగా కలిశారు. రవి గౌడ్ వెంట తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ పట్నంను కలిసిన రవి గౌడ్

## తాండూరు ఎమ్మెల్యే హిందూ ఉత్సవ సమితికి

# రూ.3,51 లక్షల విరాళం

- ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన సమితి ప్రతినిధులు



హిందు ఉత్సవ సమితికి విరాళం ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితికి వినాయక చవితి పండగ సందర్భంగా సోమవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పెద్ద ఎత్తున విరాళం ఇచ్చారు. తాండూరు క్యాంప్ కార్యాలయంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కలిసి కోరగా ఆయన మూడు లక్షల యబ్భై ఒక్క వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక పండగ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, మంచి వాతావరణంలో అందరూ ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు. ఇందుకుగాను పెద్ద ఎత్తున విరాళం ఇచ్చినందున ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు: అబీబ్ లాలా, ప్రభాకర్ గౌడ్, రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన విఠల్ నాయక్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): తాండూరు టౌన్‌కు చెందిన మహా న్యూస్ విలేకరి కుమార్ కుటుంబానికి తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ ఆర్థిక సహాయం చేశారు. కుమార్ తల్లీ మృతి చెందడంతో ఆర్థిక సహాయంగా సోమవారం నాడు విఠల్ నాయక్ ఐదు వేల రూపాయలు ఇచ్చారు ఇతర విలేకర్లు అయిన నిరంజన్, బాబార్ లకు డబ్బులు ఇచ్చి వారికీ అందజేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇన డాక్టర్ సంపత్ కుమార్ తన వంతు సహాయంగా మూడు వేల రూపాయలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం వారి వారి కి ధన్యవాదాలు తెలిపారు.

# వినాయక నిమజ్జనంకు సర్వం సిద్ధం

- లక్నాపూర్ ప్రాజెక్టును సందర్శించిన డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి
- పురపాలక చైర్మన్ అశోక్ కుమార్



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో గణేష్ నిమజ్జనం సాఫీగా సాగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి మరియు పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ ,మరియు పురపాలక శాఖ, అధికారులతో ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ లక్నాపూర్ ప్రాజెక్టులో వివిధ గ్రామాల నుండి అలాగే పరిగి పట్టణ పరిధిలోని గణేష్ మండపాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిగి మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మార్వో, సీఐ శ్రీనివాస్, పరిగి ఎస్ఐ సంతోష్, పురపాలక కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు రగడపల్లి కృష్ణ, బొంబాయి నాగేశ్వర్, మునీర్, మల్లేష్ యాదవ్, పురపాలక శానిటేషన్ విభాగం వినోద్, ఆయా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన రాష్ట్ర గౌడ్ సంఘం
# వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్


రేవంత్ రెడ్డిని కలసిన బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 09) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర గౌడ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, పోచారం మున్సి పాలిటీ కౌన్సిలర్ బాల గోని వెంకటేష్ గౌడ్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. బాల గోని వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తీసు కున్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

# నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు అభివృద్ధిని చేరువ చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 1, 2, 5, 13, 14, 15, 16 వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను రూ. 187 లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజ కవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించా రు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుధ్ద్యం, పార్కులు వంటి అన్ని సదుపాయాలను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య లు ఎదురైనా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఈ కార్యక్ర మంలో మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, డీఈఈ, ఏఈఈ, పలువురు నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తాండూరులో వినాయక నిమజ్జనంను
# ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
- అన్నీ శాఖల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తాండూరు సబ్ కలెక్టర్ శంకర్ ప్రసాద్ వెల్లడి


సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): తాండూరు లో వినాయక నిమజ్జనం వేడుకల్లో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో ఉంటూ అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలి అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక చవితి వేడుకలు ఇప్పుడు జరుగుతుండగా రెండు రోజుల ల్లో జరిగే నిమజ్జనం గురించి చర్చించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ఆయన అన్నారు. ఎవరూ ఎలాంటి నిర్లక్షం చేయరాదు అని ఆయన అన్నారు. అన్నీ శాఖల అధికారులతో పాటు ముఖ్యంగా పోలీస్ లు అలార్ట్ గా ఉండాలి అని ఆయన అన్నారు. తాండూరు కు మంచి పేరు ఉన్నదని అదే ఆనవాయితీ తో ముందుకు సాగాలి అని ఆయన పేర్కొన్నారు. అధికారుల ద్వారా సబ్ కలెక్టర్ వివిధ విషయాలను తెలుసుకున్నారు. అనంతరం తాండూరు టౌన్ లో నీ వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వినాయకులను సందర్శించారు. అక్కడి నుండి వినాయకులను నిమజ్జనం చెసే కోకట్ కాగ్న నది ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి తీరు తెన్నులను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, సిఐ సంతోష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ స్వప్న, హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


కాగ్న నది ప్రాంతాన్ని సందర్శించిన అధికారులు

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి
# అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజావాణికి 199 ఫిర్యాదులు


ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09):ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 199 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.రుణ మాఫీ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని ఆయన సూచించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల పొలాల వద్దకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భవనాలు, ఇండ్లు దెబ్బతిన్నట్లయితే వివరాలు ఇవ్వాల న్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు
## భయపడుతున్న స్థానికులు


రోడ్డుకు దగ్గరగా ఉన్న విద్యుత్ వైర్లు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కందు కూరు మండలం కొత్తూర్ వాగు సమీపంలో శ్రీశైలం జాతీయ రహదారి ప్రక్కన టీ టైం సమీపంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కొత్తూర్ గ్రామ రెవెన్యూ 136 సర్వేనంబ ర్‌ల టీటైం, ఆప్రక్కన ఫెన్సింగ్ వైర్ షాపులు నిర్వహిస్తూన్నారు. వైర్ షాపులోకి లోడ్ ఎక్కించాలన్నా, దించాలన్నా పనిచే సే సిబ్బంది భయపడుతున్నారు. ఒక లైన్ 33 కెవి, 11 కెవి లైన్ వెళ్తుందని, గత రెండు సంవత్సరాలు టీంటైం ప్రాంత ప్రజలు అక్కడ కార్లు నిలబడానికి భయపడుతున్నారు. ఇది వరకు స్థానిక విద్యుత్ ఏఈ విన్నవించామని, ఎమ్మెల్యే సబితారెడ్డి, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈసందర్భంగా షాపు యజమాని తాళ్ళ అంజయ్య మాట్లాడుతూ...గత సంవత్సరం నవంబర్ 3న మండల ట్రాన్స్‌కో ఏఈకు విన్నవించిన స్పదించడం లేదని ఆందోళన చెందారు.

★విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గతంలో రోడ్డు ప్రక్కన విద్యుత్ పోల్స్ ఉన్నాయని, రోడ్డు అభివృద్ధిలో భాగంగా గుంతగా ఉన్న రోడ్డు పైకి లేపారని, దీంతో విద్యుత్ వైర్లు రోడ్డుకు దగ్గరగా మారాయి.ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తగు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

# నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 09): వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డిఈ. దివ్యజ్యోతి, ఎఈఈ సంజయ్, కౌన్సిలర్స్, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను ఆక్రమించిన అక్రమార్కులను
# తక్షణమే అరెస్టు చేయాలి
- సి.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్
- 12న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల్లో చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులను ఆక్రమించి బహుళ అంతస్తులను నిర్మించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులను తక్షణమే అరెస్టు చేయడంతో పాటు ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సి.పి.ఐ కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ధశరథ అధ్యక్షతన జిల్లాలోని నీలం రాజశేఖరరెడ్డి భవన్ లో మేడ్చల్ – మల్కాజ్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్.బాలమల్లేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలో అనేక ప్రాంతాల్లో చెరువుల, కుంటల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ లను భూబకాసురులు, మాజీ మంత్రులు, రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని, బహుళ అంతస్తులు నిర్మించి, ప్రభుత్వ భూములను చెరబట్టారని విమర్శించారు. అక్రమార్కుల కబ్జాలకు గురైన చెరువులను వారి నుంచి విడిపించే పనిని హైడ్రా ఉధృత్తంగా కొనసాగించడాన్ని సిపిఐ ఆహ్వానిస్తోందన్నారు. ఇందులో భాగంగానే మేడ్చల్ జిల్లా పరిధిలోని కాప్రా చెరువు, యాప్రాల్ పరిధిలోని నాగిరెడ్డి చెరువు, బండబాయి కుంట, అల్వాల్ చిన్న రాయుడు చెరువు, కుత్బుల్లాపూర్ పరిధిలోని





ఫాక్ సాగర్, శామీర్ మండలంలోని మెడ్ సిటీ ఆసుపత్రి, బొమ్మరాసిపేట తదితర చెరువులను అక్రమార్కులు ఆక్రమించారని,ఈ చెరువులను కుంటలను హైడ్రా కమిషనర్ తక్షణమే పరిశీలించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు.

**సమావేశంలో జిల్లా కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్ మాట్లాడుతూ...**

జిల్లాలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలను పరిరక్షించాలని, ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు జి. దామోదర్ రెడ్డి, యూ. ఉమా మహేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, కె. దర్మేంద్ర, రచ్చ కిషన్, శంకర్ రావు, టి.శంకర్ లతో పాటు వివిధ మండలాల సిపిఐ కార్యదర్శులు పాల్గొన్నారు.

**12న, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన:**

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తు రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదలతో పలు జిల్లాల్లో అపార నష్టం సంభవించిన నేపథ్యంలో దీనిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ తెలిపారు. ఎక్కడికక్కడ నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజ యవంతం చేయాలని ఆయన కోరారు.

# ఉరుస్తున్న మున్సిపల్ కార్యాలయం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం గత కొంత కాలంగా వర్షానికి ఉరుస్తుంది. చిన్నపాటి వర్షం పడితే చాలు మొదటి అంతస్తులోని మీటింగ్ హాల్ ముందుపై నుండి నీటి చినుకులు పడుతున్నాయి. దీంతో మున్సిపల్ సిబ్బంది చేసిందేమి లేక ఉరుస్తున్న స్థలంలో ప్లేట్‌లు, డస్ట్‌బిన్ డబ్బాలు పెట్టి కాలం గడుపుతున్నారు. ప్రజలకు పాలన సాగించే మున్సిపల్ కార్యాలయమే ఉరవడం ఏంటని మున్సిపల్‌కు వచ్చే ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. కోట్ల రూపా యాలు ఆదాయం వస్తున్నప్పటికి కార్యాలయానికి రిపేర్ చేసే దిక్కు లేరా..? అని ప్రశ్నిస్తున్నారు. గతంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబారు కూడా ఉరవడంతో దాన్ని రిపేర్ చేయించిన విషయం తెలిసిందే..

# నిమజ్జనం ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



నిమజ్జన ఏర్పాట్లపై మాట్లాడుతున్న అధికారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 9): వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ముందస్తు ఏర్పాట్లపై తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. కొడంగల్ పట్టణ శివారులోని గొల్లకుంటను వారు సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులతో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి అపశ్రుతులు జరగకుండా సజావుగా కార్యక్రమం ముగిసే వరకు పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈ, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎస్సై జీవీ. సత్యనారాయణ, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు పీఆర్టీయూ కుల్కచర్ల మండల శాఖ సర్వసభ్యసమావేశం

● మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):నేడు పీఆర్టీయూ కుల్కచర్ల మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ ,గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి హాజరయ్యే సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పదోన్నతి,బదిలీలపై మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి మండల ప్రాథమిక సభ్యులు,జిల్లా బాధ్యులు,రాష్ట్ర బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): మండలం పరిధిలోని పగిడిపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన నవరాత్రులు ఘనంగా పూజలందుకున్న గణనాథుని నిమజ్జనం జుంటుపల్లి ప్రాజెక్టులో ఘనంగా నిమజ్జనం చేశారు. జై గణేష్ మహారాజ్‌కీ జై అంటూ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అన్నదానం మహాదానం

## – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



అన్నం వడ్డిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09) : అన్ని ధానలకన్న అన్నదానం గొప్పదని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సాయి నగర్ కాలనీలోని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్ని అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అన్నదానలతో పేదల ఆకలి తీరుతుందని, ఉన్నదానిలో కొంత ఇతరులకు పంచడంలో కలిగే సంతోషంతో పాటు ఆ భగవంతుని ఆశీర్వాదాలు మెండుగా ఉంటాయని గుర్తు చేశారు. అనంతరం అన్నదాత నామల ఆంజనేయులు గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ సుర్వీ రవీందర్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ గౌడ్, అశోక్, వెంకటేశ్వర్లు, రంజిత్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, సంతోష్ నాయక్, ఉసికే రాఘవేందర్ రెడ్డి, శ్రీదర్ గౌడ్, మదనయ్య, డా.ప్రసాద్, నాగేశ్వర్, రాజు, శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి

● ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితా మూర్తి కాళోజీ

● జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09): ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ జయంతిని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లా డుతూ... పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అన్న కాళోజి మాటలు అం దరికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన కలం ద్వారా తెలంగాణ భాష, యాస ఎంత మంచిగుంటుందో రాసి మరీ చూపించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు జీవితం అంకితం ఇచ్చిన కలం యోదుడు కాళోజి – చైర్మన్ కొండల్ రెడ్డి



కాళోజి నారాయణ రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09) : జీవత కాలమంతా తెలంగాణకు అంకితం ఇచ్చిన కలం యోదుడు కాళోజి నారాయణ రావు అన్ని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణ రావు 110వ జయంతి సందర్భంగా సోమవారం పోచారం మున్సిపాలిటి కార్యలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ భాష, సాహిత్యానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని వెల్లడించారు. సమాజంలో జరుగుతున్న, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఆయన కవితల ద్వారా చైతన్య వంతులను చేశారని, ఆయన స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుర్వీ రవీందర్, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రవిగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్09):ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన రవి గౌడ్ ను పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో పూల దండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రవి గౌడ్ లాంటి వ్యక్తులు మున్ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.నారాయన్ రెడ్డి, పెద్దేములు మాజీ జడ్పిటిసి ధారాసింగ్, సీనియర్ నాయకులు పి.మహిపాల్ రెడ్డి,ద్యావరి విష్ణు వర్ధన్ రెడ్డి జితేందర్ రెడ్డి, ఎస్ శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ రెడ్డి,ఉప్పరి మల్లేశం, డి వై నర్సింలు, రవిశంకర్,జమల్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# డీసీసీబీ వైస్ చైర్మన్ ఎన్నిక సంగెం రవీందర్ గౌడ్‌కు శుభకాంక్షల వెల్లువ

● గజమాలతో ఘనంగా సన్మానించిన ఉప్పరి వెంకటయ్య



యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): మండలం పరిధిలోని అగ్గనూర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అగ్గనూరు పాఠశాల చైర్మన్ ఉప్పరి వెంకటయ్య గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు డీసీబీసీ,సహకార సంఘాల సహకారంతో సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మాయిపల్లి రాజు సీనియర్ నాయకులు యాలాల మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పీసీసీ శుభాకాంక్షలు తెలిపిన సౌడపు వెంకటేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మకూరి మహేష్ కుమార్ గౌడ్‌కు కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు సౌడపు వెంకటేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోటీ.వినోద్ చారీ, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 09):విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరచాలని అందునా అమ్మాయిలు ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని తెలంగాణ గట్కా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అందునా రాజేష్ అన్నారు. ఆదివారం నాడు జరిగిన అభినందన సభలో 8వ జాతీయ గట్కా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను ఘట్కా జాతీయ రెఫరీగా శిక్షణ పొందిన తెలంగాణ కోచీలు మారుతి అశ్విని క్రాంతి కృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్పేట్ స్థానిక కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, అక్కి మాధవి, నాగార్జున స్కూల్ మీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ మహేష్, వాగ్దేవి కాలేజీ డైరెక్టర్లు రవికుమార్ నరసింహారెడ్డి పాల్గొని గట్కా అభివృద్ధి కోసం అసోసియేషన్ సభ్యులు చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.... నాగార్జున పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు ఆటల మీద కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని చైర్మన్ విఠల్ రెడ్డి రజిని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతారని తెలిపారు. వాగ్దేవి కాలేజీ మేనేజ్మెంట్ రవి మాట్లాడుతూ... మనిషి పుట్టుకతోనే ఆటలు మొదలవుతాయని చదువుల పేరుతో ఆటల నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ఆటలు ఆడటం వల్ల ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్పొరేటర్ పెండ్యాల నరసింహ మాట్లాడుతూ... అమ్మాయిలు కూడా అబ్బాయిలతో పోటీపడి ఆటలు ఆడాలని ఏ విషయంలోనూ బేధాలు చూపకూడదని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

### –వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలి : రైతు శ్రీశైలం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 9): రోడ్డు పక్కల గడ్డి మందు పిచికారి చేయడంతో వరి పంట పాడై నష్టం వాటిల్లిందని తనకు న్యాయం చేసి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సోమవారం రైతు శ్రీశైలం ఎంపీడీవో హిమాబిందుకు వినతి పత్రం అందజేశారు. చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామానికి చెందిన రైతు శ్రీశైలం వరి పంట సాగు చేశాడు. గ్రామపంచాయతీ కార్యదర్శి మురళికృష్ణ రోడ్డు పక్కన ఉన్న గడ్డిని తొలగించేందుకు గడ్డి మందు పిచికారి చేస్తున్న సమయంలో వరి పంటపై గడ్డిమందు పిచికారి చేయడంతో పంట పాడై పోయిందని రైతు ఆవేధన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శిని అడుగగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.... ఎం చేసుకుంటావో చేసుకో.... నాకు సంబంధం లేదని ఘాటుగా సమాధానం ఇచ్చాడని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల నా పంట పాడైందని గ్రామ ప్రత్యేకాధికారి దేవేందర్‌రెడ్డికి తెలిపిన నిర్లక్ష్యంగా వ్యవహారించారని ఆవేధన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని రైతు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టేకులపల్లి శ్రీనివాస్, శంకర్‌గురుప్రసాద్, గుజిలయ్య, నర్సింలు, సత్తయ్య, బాలకృష్ణ, ముకుందంగౌడ్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలి : సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 9): గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేవెళ్ల మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, కులమతాలకతీతంగా పండుగలు జరుపుకుని సోధరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, యువకులు శివ, నిరంజన్, ప్రవీణ్, సునీల్ తదితరులు ఉన్నారు.

## స్మశానవాటికకు సరిహద్దులు గుర్తించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో స్మశాన వాటికకు సరిహద్దులు గుర్తించాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తూ ...నేదునూరు గ్రామ రెవెన్యూ 300,302,322, 344 సర్వేనంబర్‌లలో స్మశాన వాటిక ఉందన్నారు. అట్టి స్మశాన వాటికకు సరిహద్దులు లేకపోవడంతో కాలక్రమేణ సరిహద్దులలో ఉన్న రైతులతో ఇబ్బందులు ఎదురవుతున్నారని పేర్కొన్నారు. అందుకు సంబంధిత అధికారులతో సర్వే చేయించి సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రవిందర్ కోరారు. ఆయనతో పాటు శ్రీనివాస్ గౌడ్, శివ రెడ్డిలు ఉన్నారు.

## నేడు ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినోత్సవం



మానసిక వైద్యనిపుణులు
మహేంద్రకుమార్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): ఈ మధ్య కాలంలో ఆత్మహత్యలకు సంబంధించిన వార్తలను మనము తరుచుగా వింటున్నాము. ఆర్థిక ఇబ్బందులు, తొందరగా ధనవంతులం అయిపోవాలని కోరిక లోన్ యాప్స్ జీవితంలో వైఫల్యం విద్యార్థులు ముఖ్యంగా పరీక్షల్లో వైఫల్యం ఆత్మహత్యల వైపు ప్రేరేపిస్తున్నాయి.ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డిని మేజర్ న్యూస్ పలకరించింది.

★మేజర్ న్యూస్: ప్రపంచ ఆత్మహత్యలు నివారణ దినోత్సవం అంటే ఏమిటీ?

డాక్టర్: వరల్ట్ సూసైడ్ ప్రివెన్షన డే అనేది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్‌చే స్థాపించపడిన వార్షిక కార్యక్రమం ప్రపంచ ఆరోగ్య సంస్థచే అమోదించబడింది. ఆత్మహత్యల పట్ల అవగాహన పెంచడం నివారణ చర్యలు ప్రోత్సహించడం, ఆత్మహత్యకు గురైన వారిని ఆదుకోవడానికి వనరులను అందించడం దీని ప్రధాన లక్ష్యం

మేజర్‌న్యూస్ : ఆత్మహత్యకు సంబంధించిన సాధారణ హెచ్చరిక సంకేతాలు

డాక్టర్: కొన్ని సాధారణ హెచ్చరికలు సంకేతాలు నిస్సహయంగా, ప్రయోజనం గురుంచి మాట్లాడడం,ఇత రులకు భారం అనే లోచనలు, కుటుంబం, స్నేహితులు, సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉండడం, విపరీతమైన మానసిన కల్లోలం, ప్రవర్తనల్లో మార్పు, ప్రత్యక్షంగా పరోక్షంగా మరణం లేదా ఆత్మహత్య గురించి మాట్లాడడం

మేజర్‌న్యూస్: మన మానసిక ఆరోగ్యం ఆత్మహత్య చుట్టూ ఉన్న కళంకాన్ని ఎలా త గ్గించగలం

డాక్టర్: కమ్యూటీలు, పాఠశాలలు, కార్యాలయాలలో మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల గురించి బహిరంగా మాట్లాడడం

మేజర్‌న్యూస్ : ఆత్మహత్యలను నివారించవచ్చా : అవును ఆత్మహత్యలను నివారించవచ్చు ముందస్తు జోక్యం, సమాజ మద్దతు, మానసిక ఆరోగ్య సంరక్షణ ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించవచ్చు

మేజర్‌న్యూస్: ఆత్మహత్య నిరోధక ప్రయత్నాలకు మనం ఎలా సహకరించవచ్చు

డాక్టర్ : అవగాహన ప్రచారంలో పాల్గొనడం ద్వారా , మానసిక ఆరోగ్యం ఆత్మహత్యల నివారణ గురించి అవగాహన, అలాంటి వ్యక్తులను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా సమాజంలో మెరుగైన మానసిక ఆరోగ్య విధానాలను, వనరుల కోసం పోరాడడం ద్వారా నివారించవచ్చు.

## వర్షాలకు కుంగిన చెరువుకట్టను పరిశీలించిన షాద్‌నగర్ ఏసిపి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 09): ఆమనగల్లు పట్టణ సమీపంలోని సురసముద్రం చెరువుకట్ట తూము వద్ద గతకొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మట్టికుంగింది. ఈ మేరకు విసయం తెలుసుకున్న షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి సోమవారం ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్, ఇరిగేషన్‌శాఖ ఏ.ఇ తిరుపతయ్య, మున్సిపల్ కమీషనర్ వసంతలతో కలిసి కుంగిన చెరువుకట్టను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా గణేష్ నిమర్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ పకడ్భందీ చర్యలు చేపట్టాలని సి.ఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌లను ఆదేశించారు. వారి వెంట ఆయా శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడంగ్పేట్ కార్పొరేషన్ లో మేయర్ కన్నా షాడో పాలన ఎక్కువ ఉంది

**▶▶ మేయర్ అనుమతులతో షాడో రిజిస్ట్రేషన్లు చేపిస్తున్నారు ▶▶ అధికారులందరినీ తన గుప్పిట్లో పెట్టుకున్న మేయర్**

**▶▶ 31వ డివిషన్లో భారీగా కబ్జాకు గురైన అక్రమాలు .... ▶▶ పట్టించుకొని ప్రజాప్రతినిధులు**



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 09): 31వ డివిజన్లో దాదాపు 5000 గజాలలో 23 ప్లాట్లుగా చేసి పక్కనున్న బై నెంబర్లతో రిజిస్ట్రేషన్ల మేయర్ షాడో చేయించారని బిజెపి కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 31వ డివిజన్ బాలాజీ నగర్ సికేఆర్ కేటీఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో సర్వే నెంబర్లు 743,744,746,748,749,750 ఉండే సర్వే నెంబర్లను పక్కనున్న పట్టాదారుల యొక్క సర్వే నెంబర్ల బై నెంబర్లు వేసి 3,600 గజాలలో ప్రభుత్వ పార్క్ ఓపెన్ స్థలాన్ని 23 ప్లాట్లుగా చేసి రిజిస్ట్రేషన్లు చేయించిన మేయర్ షాడో అని తన కంచెను తనే మేస్తున్నట్లు పలువురు స్థానికులతో పాటు భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి తోపాటు పలువురు నాయకులు ఆవేదనతో కబ్జకు గురైన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేషన్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు మేయర్ తో కుమ్మకై అక్రమ కబ్జాకు గురయ్యారని తెలిపారు. ఈ విషయంపై మేయర్ కు సంబంధం లేకుంటే ఎన్నిసార్లు విన్నవించుకున్న ఈ విషయాన్ని పక్కదారులు పట్టిం చారు గాని ఎప్పుడు కబ్జాకు గురైన వారిపై చర్య తీసుకోలేదని ప్రజాక్షేత్రంలో ఉండి కూడా



ప్రభుత్వ స్థలాన్ని గవర్నమెంట్ టీఎస్ బి పాస్ ఎలాంటి నిబంధన లేకుండా ఎలా ఇస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు మండిపడ్డారు. ప్రజాక్షేత్రంలో మేయర్ వివరణ నిరూపించుకోవాలని భారతీయ జనతా పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుపల్లి వెంకటరెడ్డి సూటిగా ప్రశ్నించారు...? ఎటువంటి వాళ్ల మీద చర్యలు తీసుకోకుండా కోట్లాది విలువచేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురి చేశారన్నారు. అందులో మేయర్ భర్త షాడో మేయర్ పాత్ర ప్రముఖంగా ఉందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపణ చేస్తున్నమన్నారు. ఈ ఉట్టి ఆరోపణలు కావు వివిధ శాఖల ద్వారా తీసుకొచ్చిన పత్రాలు ఉన్నాయన్నారు. మేయర్ నైతిక బాధ్యత వహించి అట్టి ప్రభుత్వ స్థలాలని కాపాడాలని, కాపాడని యెడల మేయర్ గా ఆ డివిజన్ కార్పొరేటర్ గా రాజీనామా చేయాలి లేనిపక్షంలో కబ్జాదారులపై చర్య తీసుకోవాలని అన్నారు. మీరు నిజాయితీ నిక్షను వినిపించుకోవాలని కోరుతున్నామన్నారు. ఒకవేళ కబ్జాదారులకే కొమ్ము కాసినట్లయితే నిర్దిష్టమైన ఆధారాలతో ప్రజాక్షేత్రంలో నిరూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నడికుడి యాదగిరి, శివారెడ్డి,రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 200 ఫీట్ల రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలా..?

**● అటువైపు కన్నెత్తి చూడని అధికారులు...**
**● అక్రమార్కులకు మెండుగా కౌన్సిలర్‌ల భర్తల సహకారాలు..! ● హైడ్రా వచ్చి కూల్చి వేసే దాకా అధికారులు స్పందించరా... !**


200 ఫీట్ల రోడ్డును అక్రమించి అక్రమ నిర్మాణాలు

కీసర క్రైమ్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్,09 ):200 ఫీట్ల రోడ్డును అక్రమార్కులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా, యదేచ్చగా, అక్రమ సెల్లార్ నిర్మాణాలు చేపడుతున్న అటువైపు మున్సిపల్ అధికారులు కన్నెత్తి కూడా చూడని వైనం నాగారం మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం నుంచి ఘట్కేసర్ వెళ్లే ప్రధాన రహదారి లోని ఆర్ ఎల్ నగర్ సమీపాన కొందరు అక్రమార్కులు 200 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని నాలుగు కమర్షియల్ సెటర్లు, సెల్లార్లు యదేచ్చగా నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అక్రమ సెల్లార్లను తొలగించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అక్రమాల వెనుక మహిళ కౌన్సిలర్ల భర్తలు ఉన్నారని ఆరోపణలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. మహిళా కౌన్సిలర్లు భర్తలు అక్రమ నిర్మాణదారుల నుండి భారీగా మామూళ్లు వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీని వల్లనే మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే హైడ్రా పరిధిలో ఉన్న నాగారం మున్సిపాలిటీలో వివిధ అక్రమాలపై హైడ్రాకు ప్రజలు ఫిర్యాదు చేసి ఉన్నారు. హైడ్రా అధికారులు సైతం దమ్మాయిగూడ, నాగారం లోని చెరువులు, కుంటలు, నాళాలను పరిశీలించారు. ఎప్పుడు ఎక్కడ అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తారని ఇళ్ల యజమానులు ఓవైపు భయపడుతుంటే, మరోవైపు అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు గానీ, మున్సిపల్ కమిషనర్ గాని అక్రమ నిర్మాణాలను తొలగించడంలో విఫలమవుతున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కబ్జాకు గురవుతున్న 200 ఫీట్ల రోడ్డులో వెలుస్తున్న నిర్మాణాలను తొలగించాలని, అలాగే అక్రమ సెల్లార్లను నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నాగారం మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ గౌడ్

## శుభాకాంక్షలు తెలిపిన బాలగోని వెంకటేష్ గౌడ్


టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ గౌడ్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపిన బాలగోని వెంకటేష్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09) : కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మహేష్ గౌడ్‌ను రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూవనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ ఇన్‌చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలసి మున్సిపాలిటీలోని పలు అభివృద్ధికి నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు.

# వాడ వాడలో పూజలు అందుకుంటున్న గణనాధులు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) :
వాడవాడల్లో బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉమ్మడి శామీర్ పేట మండలం లోని వివిధ గ్రామాలలో బొజ్జ గణపయ్యను ఏర్పాటు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ఇందులో భాగంగా తుంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేట లోని న్యూ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకున్ని ఏర్పాటు చేశారు. ఆ మండపం వద్ద యూత్ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేయగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట ఫ్రెండ్స్ కాలనీలో ఏర్పాటుచేసిన గణనాధునికి యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదినం

## సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయంలో బీఆర్ఎస్ నాయకుడు తాళ్ల జగదీష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అలియాబాద్ కు చెందిన తాళ్ల జగదీష్ గౌడ్ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలోని శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అలియాబాద్ పరిధిలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలోని శివాలయం లో మల్లారెడ్డి నూరేళ్లు అష్టైశ్వర్యాలతో తులతూగాలని స్వామివారికి ప్రత్యేక పూజలను జగదీష్ గౌడ్ జరిపారు. అలాగే మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వచ్చిన మల్లారెడ్డిని హైదరాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు వంగ వెంకట్ రెడ్డి, లాలయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు, ప్రభుత్వానికి

# వారధిగా నిలుస్తా..

## ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానించిన గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యోగులు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావించి ఉద్యోగులు, ప్రజలకు అండగా నిలుస్తానని తెలిపారు. గెజిటెడ్ లెక్చరర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ కనక చంద్రం ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి తమకండగా నిలవాలని వారంతా కోరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కోదండరాం ను శాలువాతో సత్కరించి ,పూల బొకేలను అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కనక చంద్రం, ప్రధాన కార్యదర్శి ఆర్ శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నరసింహ, వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన లెక్చరర్స్ ,మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తుంది

## జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ

సైఫాబాద్ /మేజర్ న్యూస్ : హైడ్రాను జాతీయ మాలమహానాడు స్వాగతిస్తున్నదని జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీ కృష్ణ స్వగటించారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా సంస్థ చేస్తున్న పనులను ఒక సామాజిక స్పృహ కలిగిన సంస్థగా మాల మహనాడు మద్దతునిస్తున్నదని పబ్బతి శ్రీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి, హైదరాబాద్ నగరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని వందల సంఖ్యల్లోని ఎకరాల్లోని చెరువులు కుంటలు మాయమయిపోయి వర్షాలొస్తే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బతికే దుస్తికి కారణమైన భూ బకాసురులనుండి చెరువులను,అలాగే పేద ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని కృష్ణ విజ్ఞప్తి చేసారు. కొన్నిచోట్ల మాత్రమే హైడ్రా దాడులు జరిపి మిగిలిన ఆక్రమణలను తొలగించకుండా రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అపకీర్తిని మూటకట్టుకుంటుందని, చెరువులు, కుంటలను ఆక్రమమించిన వారెవరైనా రాజకీయాలకు అతీతంగా, హైడ్రా అధికారుల పని తీరు ఉండాలని కోరుకుంటుంన్నామని ఆయన అన్నారు. తక్కువ ధరకే స్థలాలు వచ్చాయని కొని మోసపోయిన వారికి తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు.

## హిమాయత్ నగర్‌లో భారీ వర్షాలకు కూలిన చెట్లు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్ నగర్‌లో చెట్లు కూలాయి. ఆదివారం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్‌లు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్లో పర్యటించారు. స్ట్రీట్ నెంబర్ 5, 7 మరియు ఆయిల్ సీడ్స్ కాలనీలో చెట్లు పడిపోవడంతో డిఆర్ ఎఫ్ సిబ్బందితో వాటిని తొలగించారు.

# మంబాపూర్‌లో కేఫ్ పాయింట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి


కేఫ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్09)ఃమంబాపూర్ గ్రామంలో మహమ్మద్ జియావుద్దీన్ కేఫ్ టీ పాయింట్‌ను సోమవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోటిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి,తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి,కృష్ణారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి మైఫూస్, ప్రకాశం, ఖలీల్,ఆవేజ్, యాదప్ప,ఏసు, బాలప్ప,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 10లక్షలతో సిసి పనులు ప్రారంభం



కీసర,మేజర్ న్యూస్: నాగారం మున్సిపాలిటీ 3వ వార్డు గోకుల్ కాలనీలో మున్సిపల్ నిధులు 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఛైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి విచ్చేయగా కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ గోక కళావతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా రమేష్‌ను గెలిపించాలి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09) : మేడ్చల్ జిల్లా తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షునిగా బెల్దా రమేష్ గుప్తాను గెలిపించాలని జిల్లా సహా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కోరారు. సోమవారం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోటీ చేయుచున్న కీసర వాస్తవ్యులు మాజీ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీ ప్రజా సేవకుడు, కీసరగుట్ట అన్నపూర్ణ నిత్య అన్నదాన వైశ్య సత్రం అధ్యక్షుడు, బెల్దే రమేష్ గుప్తా కి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తాడని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# కోట్ల రూపాయలతో మహేశ్వరాన్ని అభివృద్ధి చేసాం...అభివృద్ధిని అడ్డుకోవద్దు

▸▸ మహేశ్వరం ప్రజలపై ప్రేమ ఉంటే నిధులు మంజూరు చేయండి ▸▸ 270 కోట్ల రూపాయల నిధులను ఆపేశారు

▸▸ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):గత బిఆర్ఎస్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి, మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ప్రేమ ఉంటే నియోజకవర్గానికి రావలసిన నిధులను వెంటనే మంజూరు చేసి, అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.జల్ పల్లి మున్సిపాలిటీలో మంజూరైన 128 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకు అడ్డుకట్ట వేసి, నేడు జరుగుతున్న పనులను మేమే చేయిస్తున్నామని ఫోటోలు దిగి గొప్ప చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది సబితా ఇంద్రారెడ్డి అని, చేసేది కూడా నేనే అని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలని సూచించారు.కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటేనియోజకవర్గానికి రావలసిన 270 కోట్ల నిధులు మంజూరు చేయించి,అభివృద్ధి చేసి గొప్పలు చెప్పుకుంటే మంచిదని సూచించారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై ప్రేమ,అభిమానం ఉంటే అభివృద్ధిని అడ్డుకోవద్దని, నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా, జల్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, వైస్ చైర్మన్ ఫరానా నాజ్, యూసుఫ్ పటేల్, కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ ఫమీద అఫ్జల్, యాయీయ, దస్తగిర్, కో ఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్, షర్ఫుద్దీన్ హమేద్, నగేష్, నాయకులు, అధికారు పాల్గొన్నారు.



# జల్ పల్లి చెరువులో నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు

★ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి సునీత రెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 09):జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనానికి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని సోమవారం మూడో రోజు కావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చెరువులో నిమజ్జనం సాఫీగా జరిగేందుకు మున్సిపల్ అధికారులు పూర్తి ఏర్పాటు చేశారు.జల్ పల్లి చెరువులో జరిగే గణపతి నిమజ్జనం ఏర్పాట్లను సోమవారం మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ. చెరువులో గణేష్ నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ దీపాలు, రోడ్లు, వాహనాల రాకపోకులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలన్నారు.పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి పర్యావేక్షిస్తుండాలని, సీఐ గురువారెడ్డి, ఎస్సై శ్రీనివాస్ కు డీసీపీ సూచించారు.అయితే ప్రస్తుతం అక్కడ ఒక క్రేన్, మున్సిపల్ సిబ్బంది, వాటర్ జాకెట్లు అందుబాటులో ఉంచామని, వీధిలైట్లు,సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసి,రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తున్నామని, మరో క్రేన్ అందుబాటులో ఉంచుతామని డీసీపీ సునీత రెడ్డికి కమిషనర్ తెలియజేశారు.

## సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలి : పోతుల వినోద్ యాదవ్



మౌలాలి, మేజర్ న్యూస్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆయన , కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులతో కలిసి జలమండలి జీఎం అశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులు చేపట్టక పోవడంతో ఆయా సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తాము ఈరోజు మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకుని వెళ్ళగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడారని తెలిపారు. తమ వినతికి జీఎం సానుకూలంగా స్పందించారని, త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫరూక్, మందభాస్కర్, వెంకటేష్, షకీల్,ఫైజల్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



జల్ పల్లి పురపాలక పరిధి శ్రీ రామ కాలనీలో శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధునికి పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు.

## మైసిగండిలో బొజ్జ గణపయ్యకు జవహర్‌లాల్‌నాయక్ దంపతుల పూజలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): కడ్తాల్ మండలం మైసిగండిలో ఏర్పాటుచేసిన పెద్ద వినాయక ఉత్సవ మండపాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు జఠావత్ జవహర్‌లాల్‌నాయక్, ప్రేమ దంపతులు సందర్శించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మైసిగండి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సిరోలి పంతు నాయక్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు హిరాసింగ్ , నాయకులు తులసిరామ్ నాయక్, రమేష్, సుమన్, వినోద్, కిషన్, రాము, శ్రీకాంత్, నరేందర్, సృజన్, బోని శంకర్, సాయి పాల్గొన్నారు.

## బొజ్జ గణపయ్యకు జోజిరెడ్డి, స్వర్ణరెడ్డి దంపతుల పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడి ఉత్సవమండపాన్ని సోమవారం మండల తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, స్వర్ణరెడ్డి దంపతులు సందర్శించారు. ఈసందర్భంగా బొమ్మ నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో జోజిరెడ్డి దంపతులతో పాటు మాజీ సర్పంచ్ ఏరువ జోజమ్మబాల్‌రెడ్డి, ఫాదర్ లూర్దురెడ్డి, స్థానికులు రాధ, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి దంపతులు గణనాధుడికి పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. గణనాధుడి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియామకం అయిన సందర్భంగా కేశంపేట్ మండల్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మైనంపల్లి చొరవతో మంచినీటి సరఫరా

అల్వాల్, మేజర్ న్యూస్, : ప్రశాంత్ నగర్ ఏరియాలో 400డిఐ నీటి సరఫరా పైప్‌లైన్ తెగిపోవడంతో భరత్ నగర్, సామలలక్ష్మి ఎన్‌క్లేవ్, మల్లికార్జున నగర్, ధరణి ఎన్‌క్లేవ్, ప్రశాంత్ నగర్ కాలనీ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో వారం రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మైనంపల్లి హనుమంత రావు మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పండుగల సీజన్ కావడంతో ప్రజలకు భారీ ఊరట లభించింది.